మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8

సంచిక : 167 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## ట్రంప్‌తో ఎలాంటి ఫోన్ సంభాషణ జరపలేదు - నెతన్యాహు

జెరుసలెం (ప్రజా మంటలు): అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో తాను ఎలాంటి ఫోన్ సంభాషణ జరపలేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు.గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల వంటి అంశాలపై నెతన్యాహు-ట్రంప్ చర్చించుకున్నట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చేలా ఇజ్రాయెల్‌ను ప్రోత్సహించేందుకు ట్రంప్ ఈ ఫోన్ కాల్ చేసినట్లు ఆ వార్తల సారాంశం. దీనిపై నెతన్యాహు ఆఫీస్ నుంచి తాజాగా స్పందన వచ్చింది."మీడియాలో వార్తలు వచ్చినట్టుగా ట్రంప్‌తో నెతన్యాహు ఎలాంటి సంభాషణ జరపలేదు" అని స్పష్టం చేసింది. ఈ విషయంపై మాజీ అధ్యక్షుడు బృందం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇదిలా ఉంటే.. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన నెతన్యాహు నాలుగేళ్ల తర్వాత ట్రంప్‌తో భేటీ అయ్యారు. 2020లో అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా జో బైడెన్‌కు నెతన్యాహు అభినందనలు తెలిపిన తర్వాత ట్రంప్‌తో ఆయనకు విభేదాలేర్పడ్డాయి. మొదటి నుంచి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగియాలని ట్రంప్ పిలుపునిస్తున్నారు.

# సివిల్‌కోడ్ తీసుకొస్తాం

- వికసిత్ భారత్ - 2047 నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కల
- ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి దేశం ఎదగాలి
- తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారాలి
- ప్రపంచం ఎదుగుదలలో భారత్‌ది ప్రత్యేక పాత్ర
- వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం
- దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు
- అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట
- అంతరిక్ష రంగంలో బలమైన శక్తిగా ఎదిగిన భారత్
- వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్ల పెరుగుదల
- నూతన నేర చట్టాలతో న్యాయానికే ప్రాధాన్యత
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఎర్రకోట వేదికగా దేశ ప్రజలకు ప్రధాని మోడీ సందేశం
- వరుసగా 11వ సారి జాతీయ పతాకావిష్కరణ



హైదరాబాద్, (ప్రజా మంటలు): ఎర్రకోట మీదుగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన ప్రసంగంలో యునిఫామ్ సివిల్ కోడ్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కోడ్‌ని తీసుకురావాల్సిన సమయం వచ్చిందని స్పష్టం చేశారు. దేశాన్ని విభజించే చట్టాలకు కాలం చెల్లిందని, అలాంటి వాటిని పక్కన పెట్టేయాల్సి అవసరముందని తేల్చి చెప్పారు. యూనిసిసి విషయంలో సుప్రీంకోర్టు కూడా సానుకూలంగా ఉందని, త్వరలోనే ఈ కలను సాకారం చేసుకుంటామని అన్నారు. దేశ ప్రజలంతా ముందుకు వచ్చి యునిఫామ్ సివిల్ కోడ్‌పై తమ అభిప్రాయాలు చెప్పాలని సూచించారు ప్రధాని మోదీ. సెక్యులర్ కోడ్‌ని తీసుకొస్తే తప్ప మతపరమైన వివక్ష పోదని అభిప్రాయపడ్డారు. 'యునిఫామ్ సివిల్ కోడ్‌పై సుప్రీంకోర్టు ఎన్నోసార్లు చర్చలు జరిపింది. దేశంలో మెజార్టీ ప్రజలు ఈ కోడ్‌కి మద్దతునిస్తున్నారు. అందుకే సుప్రీంకోర్టు కూడా సానుకూలంగానే స్పందించింది. ఇప్పుడున్న కోడ్ మతపరమైన వివక్షకు దారి తీస్తోంది. యునిఫామ్ సివిల్ కోడ్ తీసుకురావాలని రాజ్యాంగకర్తలూ కలలు కన్నారు. వాళ్ల కలల్ని నిజం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం అని అన్నారు. భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలన్నదే లక్ష్యమని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది

మిగతా 2లో..



# ప్రాజెక్టుల పేరుతో వేలకోట్లు దోపిడీ

- 2026 పంద్రాగస్టులోగా ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- పదేళ్లు అధికారంలో ఉన్నా కేసీఆర్ ఖమ్మంను పట్టించుకోలేదు
- ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్

భద్రాద్రి కొత్తగూడెం (ప్రజా మంటలు): సీతారామ ప్రాజెక్ట్‌పై మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు బోగస్ మాటలు చెబుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్టుని మంత్రుల సమక్షంలో ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సీతారామ ప్రాజెక్టు పైలాన్‌ను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. తొలి పంప్‌హౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురంలో మూడో పంప్ హౌస్‌ను మంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్, హరీశ్‌రావు సీతారామ ప్రాజెక్టు డీపీఆరే ఇవ్వలేదని.. కమీషన్ల బాగోతం బయటపడుతుందనే అలా చేయలేదని రేవంత్ ఆరోపించారు.

మిగతా 2లో..

## పొలిట్రిక్స్

అటేమో యుద్ధాలు
ఇటు అంతరంగ కుళ్ళు,
'తగ్గేదేలే' అంటున్న
'ఇగో' ఇసుర్రాళ్ళు !

సందట్లోసడేమియా
సరకుల సరఫరా
షావుకారు బుద్ధితో
అగ్రరాజ్య 'దంద'రా !

- న్యాలకంటి నారాయణ
9346200066

# ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించాం

- రుణమాఫీతో రైతన్నల్లో ఆనందం కల్పించాం
- త్వరలోనే రైతు భరోసా కూడా చేపడతాం
- అప్పులకుప్పగా చేసిన రాష్ట్రాన్ని సరిదిద్దుతున్నాం
- అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి..మోయలేని భారం కల్పించం
- నెహ్రూ నుంచి రాజీవ్ వరకు అందరూ దేశాం కోసం కృషి
- నెహ్రూ విధానాలే సస్య విప్లవానికి నాంది పలికాయి
- గోల్కొండ కోట వేదికగా సిఎం రేవంత్ స్వాతంత్ర్య సందేశం



హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణలో గత పదేళ్లలో కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్దరించడంతో పాటు.. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆరుగ్యారెంటీల్లో భాగంగా రైతులకు రుణమాఫీ చేశామని, అలాగే రైతుభరోసా కూడా త్వరలోనే అందచేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితి మొన్నటి వరకు ఉందని సీఎం రేవంత్ అన్నారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి ఆ లోటును భర్తీ చేశామని, తద్వారా సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది పలికామని వ్యాఖ్యా నించారు. నేటి స్వేచ్ఛ, స్వాతంత్యాలు ఎందరో మహనీయుల త్యాగ ఫలం అని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రేవంత్ పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను సీఎం తిలకించారు. అంతకుముందు పరేగడ్ గ్రౌండ్‌లో అమరులకు నివాళి అర్పించారు. మా సిద్ధాంతం గాంధీ సిద్ధాంతం. మా వాదం గాంధేయవాదం. తెలంగాణ రాష్ట్ర పేరును సూచించే సంక్షిప్త అక్షరాల విషయంలో టిఎస్ స్థానంలోటిజిని ప్రభుత్వం పునరుద్ధరించింది. ఇది ప్రజల ఆకాంక్ష. మా ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా విధ్వంసమై ఉంది. గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అప్పు దాదాపు 10 రెట్లు పెరిగింది.

మిగతా 2లో..

# రుణమాఫీ చేశాం..


## హరీశ్ రాజీనామా చెయ్

- లేదా అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాయాలి
- వైరా సభలో సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడం మా నైజం
- వైరాలో చివరి విడత రుణమాఫీకి శ్రీకారం
- మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ
- వైరా సభలో ముఖ్యమంత్రి వెల్లడి

ఖమ్మం (ప్రజా మంటలు): రుణమాఫీ చేయలేరని.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేసిన హరీశ్‌రావు వెంటనే రాజీనామా చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రుణమాఫీ అమలు చేశాం.. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. లేదా అమర వీరుల స్తూపం వద్ద ముక్కు నేలకు రాయాలి. తాను విసిరిన సవాల్‌ను వెనక్కి తీసుకుంటున్నట్టు హరీశ్‌రావు చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూడో విడత రైతు రుణమాఫీ సందర్భంగా.. 'సాగుకు జీవం.. రైతుకు ఊతం' పేరుతో ఖమ్మం జిల్లా వైరాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే

మిగతా 2లో..

## ప్రజా నాడి




# ఆస్పత్రిలో విధ్వంసం బీజేపీ,వామపక్ష పార్టీల పనే

## - సీఎం మమత ఆరోపణ



కోల్‌కతా (ప్రజా మంటలు): వైద్యురాలిపై హత్యాచార ఘటనను తీవ్రంగా నిరసిస్తూ బుధవారం రాత్రి చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఆర్‌జీ కార్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో గుర్తుతెలియని వ్యక్తులు విధ్వంసానికి పాల్పడటంపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ఆస్పత్రి వద్ద హింసాత్మక ఘటనలో భాజపా, వామపక్ష పార్టీల కార్యకర్తల ప్రమేయం ఉందని ఆరోపించారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు."వైద్యురాలిపై హత్యాచారానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో ఆస్పత్రి ప్రాంగణాన్ని ధ్వంసం చేసిన వారు బయటి వ్యక్తులే. కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఈ హింసకు పాల్పడినట్లు నాకు సమాచారం అందింది. వామపక్షాలు, భాజపా జెండాలు కనిపించాయి. మా ఆఫీసర్స్ ఇన్‌ఛార్జి గంట పాటు కనబడలేదు.. ఆ తర్వాత గాయాలతో ఉన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా. దీంట్లో విద్యార్థుల పాత్ర ఏమీ లేదు. గతంలో మేం కూడా అనేక ఆందోళనలు నిర్వహించాం. కానీ, ఆస్పత్రి లోపల ఇలాంటి ఘటనలకు ఎన్నడూ పాల్పడలేదు. వైద్యురాలిపై దారుణానికి పాల్పడిన వారికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ర్యాలీ చేపడుతున్నా. ఈ కేసు కు సంబంధించిన పత్రాలన్నీ సీబీఐకి అందజేశాం. బాధిత కుటుంబానికి నా తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున సానుభూతి తెలుపుతున్నాం. ఈ నేరానికి పాల్పడిన వారికి ఉరిశిక్షే సరైంది.. కానీ నిర్దోషులకు శిక్షపడొద్దు" అన్నారు.

**ఆసుపత్రిలోకి దూసుకొచ్చిన గుంపు.. సాక్ష్యాలు చెరిపేందుకేనా..?**

ఆనీఇబినీతీ తీజీజూవ ఇజీబవ । కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓ జూనియర్ డాక్టర్‌పై జరిగిన హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. దీనిని ఖండిస్తూ 'స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళల స్వాతంత్ర్యం కోసం' అంటూ బుధవారం అర్ధరాత్రి నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది.ఆ అమానవీయ ఘటన జరిగిన ఆర్జీ కార్ ఆసుపత్రిలో ఓ గుంపు విధ్వంసం సృష్టించింది. దాంతో ఎమర్జెన్సీ వార్డ్

మిగతా 3లో..

## స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, (ప్రజా మంటలు): తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్‌పర్సన్‌గా ప్రముఖ పారిశ్రామిక వేత్త, మహీంద్రా గ్రూపు సంస్థల చైర్మన్ ఆనంద్ మహీంద్రా నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆటోమొబైల్, ఏయిరోస్పేస్, డిఫెన్స్, ఎనర్జీ, ఐటీ వంటి ప్రముఖ రంగాల్లో మహీంద్రా గ్రూపు సంస్థలకు ఆయన చైర్మన్‌గా ఉన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో స్కిల్స్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ ఇటీవలే అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందింది. దీని ఏర్పాటు కోసం ఆగస్టు ఒకటో తేదీన రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట బేగరికంచెలో సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అలాగే ముఖ్యమంత్రి ఇటీవలి కాలంలోనే ఆనంద్ మహీంద్రాతో సమావేశమై స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, లక్ష్యాలను వివరించి దానికి ఛైర్ పర్సన్ గా కొనసాగాలను కోరారు. ఈ విషయాన్ని విదేశీ పర్యటనలో న్యూయార్క్ లోని ఎన్నారైలతో భేటీలో భాగంగా.. కొత్త స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఉండటానికి ఆనంద్ మహీంద్ర సానుకూలంగా స్పందించారని, కొద్ది రోజుల్లో ఆయన స్కిల్స్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఛైర్ పర్సన్ గా ఆయన పేరును ఖరారు చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఏడాది పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది.

మొదటి పేజీ తరువాయి

## రుణమాఫీ చేశాం.. హరీశ్ రాజీనామా చెయ్

హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. ' హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు. తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది. ఇప్పటికే 2 విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణాలు మాఫీ కాగా.. 2 విడతల్లో రూ.12 వేల కోట్లు రుణమాఫీ చేసింది రేవంత్ సర్కార్. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా అని ధీమాగా చెప్పారు సీఎం. దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ మాట ఇచ్చారని.. రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేస్తున్నామని సభావేదికగా రేవంత్ ప్రకటించారు. బ్యాంకుల నుంచి రైతులకు విముక్తి కలిగించాం. రైతులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేలా చేశాం. ఎంతమంది అడ్డుపడినా రుణమాఫీ అమలు చేశాం. లోక్‌సభ ఎన్నికల తర్వాత కూడా బీఆర్ఎస్ బుద్ధి మారలేదు. ప్రజలే తప్పు చేశారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నాడు' అని రేవంత్ కన్నెర్రజేశారు. వరంగల్ వేదికగా తెలంగాణ రైతులకు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు రూ.31వేల కోట్లతో రుణమాఫీ చేశాం. లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు రైతురుణాలను మాఫీ చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటికే లక్షన్నర లోపు రుణాలు మాఫీ చేసిన ప్రభుత్వం ఇవాళ రెండు లక్షల వరకు మాఫీ చేసింది. రైతుల ఖతాల్లో 18 వేల కోట్లు డబ్బులు జమ చేసింది. ఖమ్మం జిల్లా వైరాలో బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు.. ఆ వెంటనే రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయి. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల వరకు రైతుల పంట రుణాలు మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. జూలై 18న రుణమాఫీ ప్రారంభం కాగా మొదటి విడతలో 11లక్షల 34 వేల 412 మంది రైతుల ఖతాల్లో 6 వేల కోట్లు రుణమాఫీ చేశారు. రెండో విడతలో 6లక్షల40 వేల 823 మంది రైతుల ఖాతాల్లో 6 వేల 90 కోట్లు జమ అయ్యాయి. మొత్తం రెండు విడతల్లో కలిసి 17లక్షల 75 వేల235 మంది రైతులకు లబ్ది చేకూరింది. రెండు విడతల్లో కలిసి మొత్తం 12 వేల 224 కోట్లు జమ చేశారు. ఇవాళ మూడో విడత లక్షన్నర నుంచి రెండు లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశారు. మూడు విడుతల్లో కలిసి 31 వేల కోట్లు రుణమాఫీ చేసింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. ఇచ్చినమాట నిలబెట్టు కున్నామని అన్నారు. ఖమ్మం గడ్డ కాంగ్రెస్ అడ్డా. ఖమ్మం జిల్లా రైతాంగానికి అండగా నిలిచేందుకే ఈ ప్రాంతానికి వచ్చా. 2026 పంద్రాగస్టు లోపు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఖమ్మం జిల్లాలోని 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రెండు పడక గదుల ఇళ్ల పేరిట కేసీఆర్ మోసం చేశారు. మేం నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం. రాష్ట్ర వ్యాప్తంగా 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం. ఆరు గ్యారంటీల అమలుకు నిరంతరం కష్టపడుతున్నాం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. సాధ్యం కాదన్న 2లక్షల రుణమాఫీ చేసిచూపించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ రోజు చరిత్రలో లిఖించదగిన రోజు అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఛాలెంజ్ చేసి ఆగస్టు 15నాటికి రుణమాఫీ చేస్తామని చెప్పాం... చేసి చూపించామన్నారు. గత సర్కార్ నాలుగు దఫాలుగా ఇచ్చిన రుణమాఫీ వడ్డీలకే సరిపోలేదన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. పదేళ్లలో బీఆర్ ఎస్ సర్కార్ లక్ష రుణమాఫీ కూడా చేయలేదన్నారు. పదేళ్లలో వేలకోట్లు ఖర్చు చేసి సీతారామ ప్రాజెక్టు కట్టారు.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని విమర్శించారు. రూ. 30వేల కోట్లతో పూర్తి చేయాల్సిన కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను రూ లక్షా 30వేల కోట్లు ఖర్చు చేశారని అన్నారు. కమిషన్లకోసమే ఇందిర, రాజీవ్ ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని భట్టి చెప్పారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపించాం

రాష్ట్ర ఆవిర్భావ సమయంలో రూ.75,577 కోట్లుగా ఉన్న అప్పు, గత ఏడాది డిసెంబరు నాటికి దాదాపు రూ.7 లక్షల కోట్లకు చేరింది. దీనిపై శ్వేతపత్రం కూడా విడుదల చేశాం. దయనీయ స్థితిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచేందుకు ఆర్థిక పునరుజ్జీవనం అవసరం అని భావించాం. ఆ దిశగా రాష్ట్ర అప్పులను రీస్ట్రక్చర్ చేయించే ప్రయత్నంలో ఉన్నాం. ఇటీవల అమెరికా పర్యటనలో ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాం. తక్కువ వడ్డీలతో రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకునే అంశంపై మా మధ్య సానుకూల చర్చలు జరిగాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను. గతంలో మాదిరిగా అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి... రాష్ట్ర ప్రజల నెత్తిన మోయలేని భారం మోపే పనులు మేం చేయబోం అని స్పష్టం చేశారు. ఆర్థిక అవరోధాలు ఉన్నా ప్రతి ఇంటా సౌభాగ్యాన్ని నింపాలనే మహాసంకల్పంతో రూపొందించిన అభయహస్తం హామిలన్నీ తూ.చ తప్పకుండా అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.. పంచవర్ష ప్రణాళికలు రచించి, ఈ దేశానికి వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి అన్నవి రెండు కళ్లు అని నమ్మి ఆ దిశగా తొలి అడుగులు వేయించిన దార్శనికుడు పండిట్ నెహ్రూ, ఆయన ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను మనం ఈ రోజు ఆధునిక దేవాలయాలుగా పిలుచుకుంటున్నాం. ఈ దేశంలో కోట్లాది ఎకరాలు పంటలతో పచ్చతోరణాన్ని కట్టుకున్నాయంటే దానికి కారణం నెహ్రూ ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులే. నాగార్జున సాగర్, శ్రీశైలం, భాక్రానంగల్, శ్రీరాంసాగర్ లాంటి ప్రాజెక్టులు నెహ్రూ ప్రారంభిస్తే... ఆ తర్వాత వాటిని పూర్తి చేసి, కోట్లాది మంది రైతుల పొలాలకు సాగు జలాలు పారించిన ఘనత స్వర్గీయ ఇందిరాగాంధీకి దక్కుతుంది. అంతేకాదు, పారిశ్రామికంగా బిహెచ్ఇఎల్, ఇసిఐఎల్, ఐడిపిఎల్, మిధాని వంటి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు ఆ స్వర్ణయుగంలో నెలకొల్పబడినవే. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం చేపట్టి అన్నిరంగాల సమగ్రాభివృద్ధికి కృషిచేసిన ఘనత నాటి ప్రభుత్వాలది. బడా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే తెలిసిన బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయీకరణతో గ్రామీణ ప్రజల చెంతకు చేర్చిన ఘనత, ప్రతి పౌరుడుకి బ్యాంకును అందుబాటులోకి తెచ్చిన గొప్పతనం ఆ నాటి దార్శనికుల వల్లనే జరిగింది. 1947 వరకూ ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకున్న మనదేశం, ఈ నాడు ప్రపంచంలో ఆహారధాన్యాలను అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఒకటిగా ఎదగడానికి కారణం స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ ప్రవేశ పెట్టిన హరిత విప్లవమే. ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం ప్రజల సామాజిక, ఆర్థిక పునరుజ్జీవనానికి గీటురాయిగా మారింది. స్వర్గీయ రాజీవ్ గాంధీ ప్రధానిగా దేశం టెలికమ్యూనికేషన్స్ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికారు. అంతరిక్ష, అణుశక్తి కార్యక్రమాల్లో స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించే అతికొద్ది దేశాల సరసన భారతదేశాన్ని ఆనాడే నిలుపగలిగారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే అహింసనే ఆయుధంగా మలిచి చేసిన మహా సంగ్రామం మన స్వాతంత్య్ర పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నాం. రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారు. రూ.2 లక్షల వరకు అమలు చేసి చూపిస్తున్నాం. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ కావడం లేదు. అలాంటి వారిని గుర్తించి అందజేస్తాం. కలెక్టరేట్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు ఇప్పటికే అమలు చేశాం. ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తెచ్చాం. దీని పరిమితిని రూ.10 లక్షలకు పెంచాం. ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీకరణకు కట్టుబడి ఉన్నాం. అర్హులైన అందరికీ రైతు భరోసా అందిస్తాం. గత ప్రభుత్వం అనర్హులకు రైతుబంధు ఇచ్చింది. త్వరలో రైతు భరోసా పథకాన్ని ప్రారంభించబోతున్నాం. సన్నరకం వరి సాగును ప్రోత్సహించేందుకు రూ.500 బోనస్ చెల్లిస్తాం. దీని కోసం 33 రకాల వరి ధాన్యాలను గుర్తించాం. పెండింగ్ ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించాం. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర చట్టం తీసుకురావాలని భావిస్తున్నాం. డ్రగ్స్ నియంత్రణకు కఠిన నిర్ణయాలు తీసుకున్నాం. టీ–న్యాబ్‌ను బలోపేతం చేశాం. సైబర్ మోసాలు, నేరాల బారిన పడిన వారికి సహాయం కోసం 1930 నంబర్ ఏర్పాటు చేశాం. త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అంగన్వాడీలను ప్రీప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను నిర్మిస్తాం. ఇటీవలే స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశాం. ఇది విప్లవాత్మక మార్పులకు మలుపు కాబోతోంది. స్కిల్ వర్సిటీకి ఆనంద్ మహీంద్రాను ఛైర్మన్‌గా నియమించాం. తెలంగాణను ప్రపంచానికి ముఖద్వారంగా మార్చాలి. రాష్ట్ర బ్రాండ్‌ను విశ్వవేదికపై సగర్వంగా చాటాలి. ఇటీవల పెట్టుబడుల సాధన కోసం అమెరికాలో పర్యటించాం. దిగ్గజ సంస్థల అధినేతలు, ప్రతినిధులతో భేటీ అయ్యాం. ఫ్యూచర్ స్టేట్‌గా తెలంగాణను వారికి పరిచయం చేశాం. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి హైడ్రా ఏర్పాటు చేసుకున్నాం.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు.పాలకులు తప్పు చేస్తే నిలదీసే స్వేచ్ఛ తెలంగాణలో ఉందన్నారు. పరిపాలనలో లోటుపాట్లు ఉంటే సూచనలు, సలహాలు స్వీకరించే సౌలభ్యం కల్పించామని తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజాహితాన్ని చూస్తున్నామని... లోతైన సమీక్షలతో మంచి చెడులను విశ్లేషించామన్నారు. మెజారిటీ వర్గాల ప్రయోజనాలే ప్రామాణికంగా పాలన చేస్తున్నామని.. ఇంతటి వ్యవస్థలో లోటు పాట్లు ఉండొచ్చని... మా నిర్ణయాలలో తప్పు జరిగితే సరిదిద్దుకుంటున్నామన్నారు. ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ సంయమనం పాటిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యం అన్న స్పృహ, స్ఫూర్తితో పాలన చేస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామన్నామని దాన్ని అక్షరాలా అమలు చేస్తున్నామని తెలిపారు రేవంత్ రెడ్డి. ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన సాగిస్తున్నామని... ప్రజలందరికీ సామాజిక న్యాయం, సమానావకాశాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. అమరుల ఆశయాలు, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా సాంస్కృతిక పునరుజ్జీవనం, ఆర్థిక పునరుజ్జీవనానికి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుందని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రముఖ ప్రజాకవి అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ...' గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించి తెలంగాణ సాధించుకొని దశాబ్ద కాలమైనా రాష్ట్ర గీతం లేని పరిస్థితిని భర్తీ చేశామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో విస్తృత వైద్యసేవలు అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రత్యేక డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డు జారీచేసే చేస్తామని తెలిపారు. పౌరుల ఆరోగ్య సంబంధిత సమాచారం ఒకే చోట అందుబాటులో ఉంటే సులభంగా రోగనిర్ధారణ, సత్వర చికిత్సకు వీలుంటుందనే ఈ ఆలోచన చేశామన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారం కోల్పోయే నాటికి గ్యాస్ ధర 410 రూపాయలు ఉంటే..నేడు అది 1200లకు చేరిందన్నారు. అందుకే తిరిగి దాన్ని 500 రూపాయలకే ఇవ్వాలన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం ఫిబ్రవరి 27న ప్రారంభించామన్నారు. 40 లక్షల మంది లబ్దిదారులతో మొదలైన ఈ పథకం నేడు 43 లక్షల మందికి చేరిందన్నారు. పేదలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించాలన్న భావనతో గృహజ్యోతి పథకం అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే ప్రతి ఇంటికి ఉచిత వెలుగులు పంచుతున్నామని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రస్తుతం 47 లక్షల 13 వేల 112 మంది లబ్ది పొందుతున్నారని తెలిపారు. వ్యవసాయరంగం అత్యంత ప్రాధాన్యత అంశంగా తమ ప్రభుత్వం ఉందన్నారు. అందుకే డ్జెట్‌లో 72,659 కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. రుణ భారంతో ఇబ్బంది పడ్డ రైతన్నలు తల ఎత్తుకొని దర్జాగా తిరిగే రోజులు వచ్చాయని పేర్కొన్నారు. రైతు భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్న లక్ష్యంతో విధివిధానాలు రూపొందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపసంఘం రాష్ట్రంలో పర్యటించి రైతులు, రైతు సంఘాలు, రైతు కూలీలు, మేధావుల అభిప్రాయాలు తీసుకొని విధి విధానాలు రూపొందిస్తోందన్నారు. అనంతరం పథకం అమలు చేస్తామని తెలిపారు. వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోందన్న రేవంత్ పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు నష్టపోతున్నారన్నారు. అందుకే సన్నరకం వరి ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్టు తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధరను కల్పిస్తూ, కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం. రైతుల సౌలభ్యం కోసం మొన్నటి రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ కేంద్రాల సంఖ్యను 7,178కి పెంచామన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని వివరించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం. నకిలీ విత్తన అక్రమార్కులను ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందన్నారు. కేంద్రం అందిస్తున్న ఫసల్ బీమా యోజన పథకంలో చేరి రైతులకు పంటలబీమా పథకం వర్తింప చేస్తామన్నారు. రైతుల తరఫున ప్రభుత్వమే బీమా ప్రీమియాన్ని చెల్లిస్తుందని తెలిపారు. రైతులకు పైసా ఖర్చు లేకుండా పంటలకు పూర్తి భద్రత కలుగుతుందన్నారు. రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలు, పంటల దిగుబడికి సంబంధించి శాస్త్రీయ పద్ధతులు తెలియజేయడానికి 'రైతు నేస్తం' కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఉద్యాన పంటల సాగు, ఆయిల్ పామ్ సాగుకి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందన్నారు. రైతుల పాలిటశాపంగా మారిన ధరణి సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. ధరణి అమలులో అవకతవకలు, లోపభూయిష్ట విధానాల కారణంగా రైతులకు ఎంతో కష్టం కలిగిందన్నారు. ధరణిలో అనేక అవకతవకలు జరిగినట్టుగా గుర్తించామని పేర్కొన్నారు. 'ధరణి సమస్యల పరిష్కారానికి 2024 మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ధరణిలో సమస్యల పరిష్కారం, పరిష్కారం చేయలేనివి ఉంటే సదరు దరఖాస్తులను తిరస్కరిస్తే దానికి గల కారణాలను తప్పకుండా నమోదు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు పేరుతో నూతన గృహనిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రతీ నియోజకవర్గంలో కనీసం 3,500 ఇళ్ళ చొప్పున నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పేదలు ఇళ్ళు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటపై జాతీయ జెండాను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పోలీసు సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీతారామ పంప్‌హౌజ్ ప్రారంభం

స్వాతంత్ర్య దినోత్సవం నాడే ఖమ్మం ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభించడం ఎంతోసంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు నిధుల కోసం ఒత్తిడి చేస్తే నేను మిగతా జిల్లాల గురించి కూడా ఆలోచిస్తున్నా. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా నిధుల కేటాయింపులో ఖమ్మం జిల్లాకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాం. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు నీళ్ళు ఇవ్వలేదు. కేసీఆర్, హరీష్ బోగస్ మాటలు చెబుతారు గనుక ఆ పార్టీ నేతలు నీళ్ళ కోసం ఆందోళన చేయలేదు. నాగార్జున సాగర్ నీళ్ళు రాకపోయినా గోదావరి జలాలతో సాగర్ ఆయకట్టు కోసం వైరా లింక్ కెనాల్ చేపట్టాం. లింక్ కెనాల్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటపడి చేపించామని అన్నారు. మంత్రి తుమ్మలపై నమ్మకంతో నష్ట పరిహారం ఇవ్వక పోయినా లింక్ కెనాల్‌కు రైతులు భూములు ఇచ్చారు. హరీష్ రావు దూలంలాగా పెరిగారు కానీ బుద్ధి పెరగలేదు. రీ డిజైన్ పేరుతో ప్రాజెక్ట్ అంచనాలు పెంచారు. కమిషన్ల కోసం పంప్ మోటార్లు పెట్టారు. నాలుగేళ్లుగా పంప్ హౌస్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. ఆరు నెలలు రేయింబవళు కష్టపడి పంప్ హౌస్‌లో నీరు పారేలా చేశాం. కృష్ణా జలాలు రాక పోయినా ఖమ్మం జిల్లాకు గోదావరి నీళ్ళు అందే అవకాశం ఉంది. పొరుగున ఉన్న నల్గొండ జిల్లాతో నీటి పంచాయితీ లేకుండా గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లాలో ఆయకట్టుకు నీరు అందిస్తాం. హరీశ్ అభినందించక పోయినా ఫర్వాలేదు కానీ అవమానించేలా మాట్లాడొద్దు. రానున్న రోజుల్లో 80 శాతం పూర్తయిన ప్రాజెక్టులను మొదటి దశ ప్రాధాన్యంగా పూర్తి చేస్తాం' అని రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టడానికి కొత్త అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు సీఎం రేవంత్. ఖమ్మం జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు నాలుగేళ్లుగా సీతారామ ప్రాజెక్ట్ పంపులను ఆన్ చేయలేదన్నారు. తాము నీళ్లు చల్లుకోలేదు..గోదావరి తల్లి తమ మీద నీళ్లు చల్లిందన్నారు. నల్గొండ జిల్లాలోనూ అనేక ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు రేవంత్. పాలమూరు జిల్లాలోనూ పరిస్థితులు అలాగే ఉన్నాయని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను కేసీఆర్ కుటుంబం విధ్వంసం చేసిందన్నారు. 1500 కోట్లతో పూర్తి కావాల్సిన ఇందిరా సాగర్ ప్రాజెక్టును ..18వేల కోట్ల అంచనాకు పెంచారని చెప్పారు సీఎం రేవంత్. రూ. 7500 కోట్లు ఖర్చు చేసి చుక్కనీరు గుంట భూమికి ఇవ్వలేదని ధ్వజమెత్తారు. తమ మంత్రుల మధ్య ఎంతో పోటీ ఉందని.. అందుకే గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు పారించాలనే ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ప్రాజెక్టులను నాలుగు భాగాలుగా విభజించామన్నారు. 80 శాతం పెరిగి ..60శాతం, 4 శాతం,20 శాతం ప్రణాళిక ప్రకారం ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తామన్నారు. గోదావరినీటిని కృష్ణా పరివాహక ప్రాంతాలకు తరలించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా సీతారామ ప్రాజెక్ట్ 3వ పంప్ హౌస్ ను గురువారం ప్రారంభించారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి.. ఉపముఖ్యమంత్రి భట్టిని ఆహ్వానించారు.ఆయన ప్రత్యేక పూజలు చేసి పంపి హౌస్‌ని ప్రారంభించారు. ములకలపల్లి మండలం కమలాపురం దగ్గర మధ్యాహ్నం 12 గంటలకు సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ 3 ని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క చేతులు మీదుగా ప్రారంభించారు. కాగా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ పూసుగూడెం దగ్గర రెండవ పంప్ హౌస్ ను ఈరోజు ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాకు త్వరగా నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ నాయక్ నిరసనకు దిగారు. దీంతో వారిని పోలీసులు ముందుగానే అరెస్ట్ చేశారు. ఈ పథకం కింద 3.29 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు, 3.45 లక్షల ఎకరాల స్థిరీకరణ ఆయకట్టుకు నీరివ్వాలన్నది లక్ష్యం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞం కింద నాలుగు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించేందుకు రాజీవ్‌సాగర్, ఇందిరా సాగర్ ఎత్తిపోతల పథకాలను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత పునరాకృతిలో భాగంగా నిర్మాణంలో ఉన్న రెండు ఎత్తిపోతల పథకాల స్థానంలో 'సీతారామ'కు గత భారాస ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2016 ఫిబ్రవరి 16న రూ.7,926 కోట్లతో దీనికి పరిపాలనా అనుమతి ఇచ్చింది. 2018లో ఈ అంచనా వ్యయం రూ.13,057.98 కోట్లకు పెరిగింది. ఇప్పటికే చేపట్టిన పనులకు పెరిగిన ధరలు, ఇంకా టెండర్లు పిలవాల్సిన డిస్ట్రిబ్యూటరీ పనులకు కలిపి సుమారు రూ.18,600 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఇప్పటి వరకు రూ.7,919.65 కోట్లు ఖర్చుచేయగా సుమారు మరో రూ.పదివేల కోట్లు వ్యయం చేయాల్సి ఉంటుంది.

## ఇజ్రాయెల్ విషయంలో వెనక్కి తగ్గేదిలేదు

### - స్పష్టం చేసిన ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ



టెహ్రాన్ (ప్రజా మంటలు): ఇజ్రాయెల్ పై ప్రతీకారం తీర్చుకొనే విషయంలో ఎవరైనా వెనక్కి తగ్గినా.. రాజీపడినా దైవాగ్రహానికి గురికాక తప్పదని ఇరాన్ సుప్రీం లీడర్ అయాతొల్లా అలీ ఖమేనీ హెచ్చరికలు జారీ చేశారు.హమాస్ రాజకీయ విభాగం అధిపతి ఇస్మాయిల్ హనియా హత్యకు ప్రతీకారం తీర్చుకొనేందుకు ఇరాన్ ప్రయత్నాలను ముమ్మరం చేసిందన్న వార్తలు వస్తున్నవేళ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.ఇజ్రాయెల్‌పై దాడి విషయంలో ఇరాన్ పునరాలోచించేలా శత్రువు మానసిక యుద్ధం చేస్తున్నారని ఖమేనీ పేర్కొన్నారు. రాజకీయ, సైనిక, ఆర్థిక విషయాల్లో కానీ ఏమాత్రం వెనక్కి తగ్గినా దేవుడి నుంచి శిక్ష తప్పించుకోలేరని పేర్కొన్నారు. "నేటి ఆధిపత్య శక్తులకు తలొగ్గే ప్రభుత్వాలు ఒకటి గుర్తుపెట్టుకోవాలి. వాటి సైజు, బలంతో సంబంధం లేకుండా.. ప్రజాశక్తిని ఆకర్షించి.. ప్రత్యర్థి అసలైన సామర్థ్యాన్ని కచ్చితంగా అంచనావేస్తే ఆ శక్తులను ధిక్కరించవచ్చు" అని ఖమేనీ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇరానియన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. శత్రువు బలాన్ని అతిగా ఊహించుకోవడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. 1979 నుంచి అమెరికా, బ్రిటన్, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తూనే ఉన్నాయన్నారు.మరోవైపు ఇజ్రాయెల్ మాత్రం టెహ్రాన్ నుంచి ఏదైనా దుందుడుకు చర్యకు పాల్పడితే.. కచ్చితంగా బలమైన ప్రతిస్పందనను చవిచూడాల్సి ఉంటుందని చెబుతోంది.గత నెలలో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లో హత్యకు గురయ్యారు. ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న అనంతరం ఓ అతిథిగృహంలో ఆయన విశ్రాంతి తీసుకొన్న వేళ దాడి జరిగింది. ఈ దాడిలో ఆయనతోపాటు ఒక బాడీగార్డ్ కూడా ప్రాణాలు కోల్పోయాడు. హనియా విశ్రాంతి తీసుకొన్న గదిలో ఇజ్రాయెల్ రెండు నెలల క్రితమే పేలుడు పదార్థాలను పెట్టిందన్న కథనాలు వచ్చాయి. దీనిపై స్పష్టత మాత్రం లేదు. ఇరాన్ మాత్రం దాడి బయట వైపు నుంచి జరిగినట్లు చెబుతోంది.

# ఒడిదొడుకులతో అత్తెసరుగా సాగిన విద్యాభ్యాసం



## సమాజం నేర్పినదే ఎక్కువ

**- సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు**

**- దూలిపాళ అరుణ, రచయిత్రి**
**8712342323**

**(నిన్నటి సంచిక తరువాయి)**

**(ప్రసిద్ధ కథకులు, నవలాకారులు, సాహిత్య విమర్శకులు, సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు గారి 75వ జన్మదిన వజ్రోత్సవ సందర్భంగా బి.ఎస్.రాములుగారితో ప్రత్యేక ముఖాముఖి)**

మా అమ్మ బీడీలు చేసి మమ్మల్ని పెంచి పోషించింది. మా తాతయ్యకు మా నాన్న మేనల్లుడు. మా చుట్టూ మా మేనమామ, మేనత్త, అమ్మమ్మ, తాతయ్య ఉండడం వల్ల మా అమ్మకు ఒంటరితనం తెలియదు. ఆరోజుల్లో పిల్లలను కొడితేనే చదువు వస్తుందనే దుర్భావన ఉండేది. మా అన్న దెబ్బల బాధ తట్టుకోలేక చదువు మానేసిండు. మా అమ్మ కిరాణా షాపులో జీతం ఉంచింది. తొమ్మిదేండ్ల వయసు పిల్లవాడు కావడంవల్ల షాపులో ఉండలేక పోయాడు. ఇంట్లో అందరూ తిడుతుంటే, కొడుతుంటే దేవుని కోసం ముడుపు కట్టిన గురిగి పగులగొట్టి ఆ డబ్బులతో బొంబాయి పారిపోయాడు. మా ప్రాంతం నుండి చాలామంది బొంబాయికి వెళ్ళి పనిచేసేవాళ్ళు.

**3. ఇంట్లో అలాంటి పరిస్థితులు ఉండగా మీ విద్యాభ్యాసం ఎలా కొనసాగింది?**

జ :- నేను చిన్నప్పటి నుండీ చదువుపట్ల ఆసక్తి కలిగి ఉండేవాడిని. మా అన్న రాజ నర్సయ్య ఉపాధ్యాయుల పట్ల ఉన్న భయంతో నన్ను కూడా బడికి వెళ్ళొద్దనేవాడు. నేను బాలశిక్ష సాతాని అయ్యోరు పంతులు దగ్గర చదువుకున్నాను. ప్రాథమిక విద్య మర్కజి ప్రైమరీ స్కూల్, జగిత్యాలలో ఐదవ తరగతి వరకు చదువుకున్నాను. దాన్ని సెంట్రల్ ప్రైమరీ స్కూల్ అంటారు. తరువాత మల్టీ పర్పస్ హైస్కూల్ లో 6వ తరగతులు చేరాను. ఆ పాఠశాలలో 12వ తరగతి వరకు ఉండేది. 6వ తరగతి నుండి మల్టీపర్పస్ హైస్కూల్ లో చదివాను. 1967 మార్చిలో 12వ తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. ప్రథమశ్రేణిలో పాసయ్యాను. 9వ తరగతిలో ఎక్కువ మార్కులు వచ్చినవారిని 10వ తరగతి ఆప్షనల్స్ లో ఎమ్ పి సి, బి పి సి గ్రూపులో చేర్చేవారు. తక్కువ మార్కులు వచ్చినవారిని ఆర్ట్స్ గ్రూపులో పెట్టేవారు. నేను ల్యాబ్ ఫీజు 15 రూపాయలు కట్టలేదు. అమ్మనడిగితే చదువు బంద్ చేయుమన్నది. దాంతో సిఇసి తీసుకున్నాను. 7 సంవత్సరాల కాలంలో నేనొక్కడినే ఫస్ట్ క్లాస్ లో పాసయ్యాను.

**4. మీ ఉద్యోగజీవితం ఎలా ప్రారంభమైంది?**

జ : అప్పటి రోజుల్లో ఫస్ట్ క్లాస్ లో పాసయిన వాళ్ళకు. పోస్టాఫీసులో ఉద్యోగం వచ్చేది. అందుకని డిగ్రీ చేయలేదు. నాకున్న మార్కులను బట్టి ఉద్యోగం వస్తుందన్న నమ్మకంతో జగిత్యాలలో టీచర్ ట్రైనింగ్ ఉన్నప్పటికీ జాయిన్ కాలేదు. ఎందుకంటే ఆ రోజుల్లో టీచర్లకు 96 రూపాయల జీతం ఉంటే పోస్ట్ ఆఫీసులో 240 రూపాయలు ఉండేది. పోస్టల్ ఉద్యోగం రాలేదు. మూడేళ్లు చూసి ధర్మపురిలో ఈవెనింగ్ కాలేజీలో జాయినయ్యాను. పొద్దుటి సమయమంతా న్యూస్ పేపర్ ఏజెంటుగా ఉంటూ, బీడీల కంపెనీలో పని చేసుకుంటూ చదువుకున్నాను. 1970–74 మధ్య ధర్మపురిలోని శ్రీ లక్ష్మీ నరసింహ సంస్కృతాంధ్ర కళాశాలలో డి ఓ ఎల్, బి ఓ ఎల్ చేయడం జరిగింది. జై తెలంగాణ, జై ఆంధ్ర ఉద్యమాల వల్ల నాలుగేళ్ళ కోర్సు అయిదేళ్లు కొనసాగింది. 1973లో ఆదిలాబాద్ జిల్లా డిఎస్సీలో డి ఓ ఎల్ అర్హతతో తెలుగు పండిట్ పోస్టుకు ఎంపికయ్యాను. పోస్టింగ్ ఆర్డర్ రాలేదు. పైరవీ చేసి డబ్బులు ఇస్తే పోస్టింగ్ ఆర్డర్ ఇస్తారని అన్నారు. సరేనని ఒకరికి డబ్బులు ఇచ్చాను. ఆయన ఆ ప్రయత్నం చేశాడో లేదో కానీ నాకు ఉద్యోగం రాలేదు. ఆ సెలక్షన్ లెటర్ చూసి నేను పనిచేస్తున్న బీడీ కంపెనీ యజమానురాలు మిట్టపల్లి ఈశ్వరమ్మ మా అక్క కూతురు శ్యామల ఉందని చెప్పి నన్ను ఒప్పించారు. 1973 మే 17వ తేదీన శ్యామలతో పైడిమడుగు లలో పెండ్లి జరిగింది. ఎమర్జెన్సీ విధించిన తరువాత 5 నెలలకు 1975 డిసెంబర్ లో సాంఘిక సంక్షేమ శాఖలో ఎలుగందలలో హాస్టల్ వార్డెన్ ఉద్యోగం వచ్చింది.

**5. ఆర్.ఎస్.ఎస్ పట్ల మీరు ఆకర్షితులవడానికి ప్రేరణ ఏమిటి?**

జ :- మా ఇంటిముందే ఆర్ ఎస్ ఎస్ శాఖ నడిచేది. 9 వ తరగతి నుండి శాఖకు వెళ్ళేవాళ్ళం. చెంచు లక్ష్మయ్య, శ్రీధర్ జీ, కళ్ళేపు విద్యాసాగర్ జీ మొదలైన వాళ్ళు ఇతర ప్రాంతాల నుండి వచ్చి శాఖను నడుపుతుండేవారు. మా ఇంటి చుట్టూ మా క్లాస్ మేట్స్, బ్యాచ్ మేట్స్ పల్లెటూళ్ళ నుండి చదువుకోవడానికి వచ్చి ఇక్కడ కిరాయికి ఉండేవాళ్ళు. అందరమూ ఆ శాఖకు వెళ్ళేవాళ్ళం. 1967 నుండి 1970 దాకా నేనే ముఖ్య శిక్షక్ గా శాఖను నడిపేవాడిని. ధర్మపురికి పోయినాక 1972 దాకా అక్కడ కూడా శాఖను నడిపేవాడిని. మేము మతం కన్నా దేశభక్తి గురించి ఆకర్షితులమైనాము.

**6. మీ దృష్టి సాహిత్యం వైపు ఎప్పుడు మళ్ళింది?**

జ :- నాకు చిన్నప్పటి నుండి సాహిత్యం పట్ల ఆసక్తి. మా ఇంటి సమీపంలోనే శాఖా గ్రంథాలయానికి వెళ్లి పత్రికలు, పుస్తకాలు తెగ చదివేవాళ్లం. 9వ తరగతి నుండి కథలు, పాటలు, పద్యాలు రాసేవాణ్ణి. భాస్కర్ రెడ్డి సార్, కమలాకర్ రావు సార్ బాగా ప్రోత్సహించారు. అట్లా స్కూల్లో వ్యాసరచన పోటీల్లో, ఉపన్యాస పోటీల్లో ముందుండేవాడిని. అనేక బహుమతులు గెలుచుకునే వాడిని. 9వ తరగతి నుండి నేను మాతోటి విద్యార్థులకు త్రైమాసిక, షాన్మాదిక, వార్షిక పరీక్షల జవాబు పత్రాలను దిద్ది మార్కులు వేసేవాడిని. 300 మంది విద్యార్థులలో ఆ అవకాశం నాకు వచ్చింది. తద్వారా నాకు ఎంతో అవగాహన పెరిగి, తోటి విద్యార్థుల స్థాయి ఏమిటో తెలిసేది.

నేను జగిత్యాలలో డిగ్రీ చదవకపోయినా దివాకర్ల వేంకటావధాని గారు, విశ్వనాథ సత్యనారాయణ గారు, సి. నారాయణరెడ్డి గారు వచ్చినపుడు నా స్నేహితులతో పాటు కాలేజీకి వెళ్ళి వాళ్ళ ప్రసంగాలు వినేవాడిని. ధర్మపురిలో కూడా మేము కవిసమ్మేళనాలు జరిపే వాళ్ళం. ముత్యాల విశ్వనాథం, జయధీర్ తిరుమల రావు, మంచాల గంగాధర్, సంగనభట్ల నర్సయ్య ఇట్లా స్థానికులు ఎంతోమంది 20, 25 మంది దాకా కవిసమ్మేళనంలో పాల్గొనేవాళ్ళం. ప్రసంగాలు, ఉపన్యాసాలు నిర్వహించుకునే వాళ్ళం. కార్తీకపౌర్ణమి గోదావరీ తీరాన ఇసుక తిన్నెల్లో ఆటలు పాటలు ఉండేవి. నిరుద్యోగం, నిరాశ, ఇంకోవైపు ఉత్సాహం. నేను దిన, వార, మాస పత్రికలతో పాటు యువభారతి ప్రచురణలను, ఎమెస్కో ప్రచురణలన్నింటినీ తెప్పించేవాడిని. నేను న్యూస్ పేపర్ ఏజెంటును కాబట్టి నాలుగు పుస్తకాలు తెప్పిస్తే ఒక పుస్తకం కమిషన్ గా మిగిలేది. అట్లా నా గ్రంథాలయం తయారైంది. ఆరుద్ర 'సమగ్రాంధ్ర సాహిత్యం' పుస్తకాలు మొదలైన ఎన్నో పుస్తకాలు చదివాను. సాహిత్యమంటే ఇదీ అదీ అని కాకుండా అన్ని పుస్తకాలు చదివేవాడిని.

**7. మీరు నిర్వహించిన బాధ్యతల గురించి చెప్పండి.**

జ : నేను ఏపని చేసినా అంకితభావంతో చేశాను. అయిదేళ్ల పాటు 1972 దాకా ఆర్ ఎస్ ఎస్ ముఖ్య శిక్షక్ గా పనిచేసి 50 సంవత్సరాలు గడిచినా ఆర్ ఎస్ ఎస్ గురువులు గానీ, నా నుండి శిక్షణ పొందినవారు గానీ, సహచరులు గానీ ఇప్పటికీ స్నేహంగా ఉంటారు. ఉద్యోగం వచ్చాక ఉద్యోగ సంఘాలను నిర్మాణం చేశాను. 'సంఘమిత్ర' అనే పేరుతో పత్రిక నిర్వహించాను. హాస్టల్ వార్డెన్ గా ఉన్న సమయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వం 20 సూత్రాల పథకం కింద 25 మంది ఉండే హాస్టళ్లలో 100 సీట్లకు పెంచుమని ఆదేశాలు జారీ చేసింది. సైకిల్ మీద ఒక స్టాఫ్ ని తీసుకొని మానేరు డ్యామ్ కి అటు ఇటు ఉన్న గ్రామాలన్నీ తిరిగి 100 మందిని చేర్పించాను. సుమారు 40,50 గ్రామాలు తిరిగాము. దానివల్ల నాకు దళిత వాడల్లో వాళ్ళ జీవితాల గురించి తెలిసివచ్చింది. మానేరు డ్యామ్ కడుతున్నందువల్ల బలి ఇస్తారని ప్రచారం చేశారు. హాస్టళ్లలో పురుగుల అన్నం పెడతారనే అపవాదును తొలగించడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఒక విద్యార్థి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ అయ్యాడు. అతడే ఘంటా చక్రపాణి. అట్లా ఎంతోమందిని చదువు వైపు మరల్చాను. అప్పుడే 'గ్రామాలకు తరలిరండి' అనే నినాదంతో విద్యార్థులు ఉద్యమం చేశారు. విప్లవోద్యమాలు ప్రారంభం అయినాయి.

**(మిగిలిన ఇంటర్వ్యూ రేపు కొనసాగుతుంది)**



# జగిత్యాల ఓల్డ్ హిస్కూల్ లో ఎస్ ఎస్ సి టాపర్లకు సముచిత సత్కారం



జగిత్యాల వాస్తవ్యులు కీ.శే.దాసరి లక్ష్మీకాంతం, కీ.శే.దాసరి లలితమ్మ దంపతుల స్మృతిలో అందజేసే నగదు పురస్కారాలు
2024 - సంవత్సరానికి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) జగిత్యాల, పదవ తరగతి/SSC పరీక్షల్లో
అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి ఎంపికైన విద్యార్థుల వివరాలు

| బొమ్మిశెట్టి సాగర్<br>తెలుగు మాధ్యమం (బాలురు) | | గోలి రంజిత్<br>ఆంగ్ల మాధ్యమం (బాలురు) | | తెలుకుంట్ల వైష్ణవి<br>ఆంగ్ల మాధ్యమం (బాలికలు) | |
|---|---|---|---|---|---|
| తండ్రి | బొమ్మిశెట్టి రాజు | తండ్రి | గోలి కుమార్ | తండ్రి | పిల్లి నర్సయ్య (గార్డియన్) |
| తల్లి | బొమ్మిశెట్టి యదమ్మ | తల్లి | గోలి కవిత | తల్లి | పిల్లి లక్ష్మి " |
| ఊరు | జగిత్యాల | ఊరు | జగిత్యాల | ఊరు | జగిత్యాల |
| వృత్తి | కూలి పని | వృత్తి | వ్యవసాయం | వృత్తి | పాన్ షాప్ |
| ఇంటర్ | Govt SKNR జూనియర్ కళాశాల జగిత్యాల | ఇంటర్ | శ్రీ చైతన్య జూనియర్ కళాశాల జగిత్యాల | ఇంటర్ | మోడల్ స్కూల్ కండ్లపల్లి, జగిత్యాల |
| ఆప్షనల్స్ | BIPC | ఆప్షనల్స్ | MPC | ఆప్షనల్స్ | BIPC |

దాసరి నాగభూషణం, S/o కీ.శే. దాసరి లక్ష్మీకాంతం.

జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజా మంటలు) : స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల ఓల్డ్ హై స్కూల్లో చదివి 2024 లో ఎస్ ఎస్ సి పరీక్షల్లో టాప్ గ్రేడ్ సాధించిన ముగ్గురు విద్యార్థులకు స్వర్గీయ దాసరి లక్ష్మీకాంతం, లలితమ్మ స్మారక పురస్కారాలు అందజేశారు. వీరిలో ఇద్దరు బాలురు, ఒకరు బాలిక ఉన్నారు. ఈ విజేతలకు మెమొంటో, ప్రశంసాపత్రంతో పాటు ఒక్కొక్కరికి రూ. 5000 /- నగదును ప్రదానం చేశారు. ఓల్డ్ హై స్కూల్లో పదవతరగతి తెలుగు మీడియం లో తొలి స్థానం పొందిన బొమ్మిశెట్టి సాగర్, ఇంగ్లిష్ మీడియంలో తొలి స్థానం పొందిన గోలి రంజిత్, తెలుకుంట్ల వైష్ణవి ఈ బహుమతులు పొందారు. ఈ రోజు వేడుకల్లో భాగంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు తమ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వారితో పాటు విశ్రాంత ఉద్యోగులు జి.గంగాధర్, సి. దామోదర్ ఇతర పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమకు లభించిన ఈ ప్రోత్సాహానికి విద్యార్థులు, వారి తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ బహుమతి ప్రదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ బహుమతులు ఇక నుంచి ప్రతి సంవత్సరం ఓల్డ్ హై స్కూల్ లో చదివిన తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో టాపర్ గా నిలిచే విద్యార్థినీ విద్యార్థులు నలుగురిని ఎంపిక చేసి అందజేస్తారని ప్రదాతల ప్రతినిధి జి. గంగాధర్ తెలిపారు. విశ్రాంత అటవీ అధికారి దాసరి నాగభూషణం స్వర్గీయులైన తమ తల్లిదండ్రులు దాసరి విశ్వనాథం, లలితమ్మ గార్ల పేరిట ఈ పురస్కారాలను ఈ సంవత్సరమే ఆరంభించారు. వారి జ్ఞాపకార్థంతో పాటు విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ బహుమతులను నాగభూషణం ఏర్పాటు చేశారు. జగిత్యాల వాస్తవ్యులైన ఆయన ఓల్డ్ హై స్కూల్ పూర్వ విద్యార్థి. తాను చదివిన పాఠశాల అనే గౌరవంతో ఈ పురస్కారాన్ని ఈ స్కూల్ విద్యార్థులు కోసం ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు. ఫారెస్ట్ కన్జర్వేటర్ గా ఉన్నత హోదాలో పదవివిరమణ చేసిన నాగభూషణం ప్రస్తుతం హైదరాబాద్ లో ఉంటున్నారు.












**జగిత్యాల శాతవాహన హిస్కూల్ విద్యార్థుల స్వాతంత్రోత్సవ వేడుకల సమాహారం**

# సివిల్‌కోడ్ తీసుకొస్తాం




ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట లో స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.. భారీ సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సంకల్పం తీసుకుందని, దేశాభివృద్ధికి నూతన ఆర్థిక విధానాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఉపాధి కల్పనలో గణనీయమైన ప్రగతి సాధించామని, యువతకు నూతన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరంగాల్లో ఆధునిక సాంకేతికతకు పెద్దపీట వేస్తామని, భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భావిస్తుందన్నారు. స్వయం సహాయక రంగాలకు ఇప్పటి వరకు రూ.9 లక్షల కోట్ల రుణాలు ఇచ్చామని, కోటి మంది మహిళలను లక్షాధికారులుగా మారుస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. వికసిత్ భారత్ థీమ్ తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారని, అభివృద్ధి బ్లూ ప్రింట్‌గా సంస్కరణలు తీసుకొస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. 'నేషన్ ఫస్ట్.. రాష్ట్ర హిత్ సుప్రీం' సంకల్పంతో ముందుకెళు తున్నామని, బ్యాంకింగ్ రంగంలో ఎన్నో సంస్కరణలు అమలుచేశామని చెప్పారు. భారత్ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రపంచంలోనే బలమైందని అన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా 15 కోట్ల మందికి లబ్ది చేకూరుతుందని, భారత్‌లో చిరు ధాన్యాలు ప్రపంచంలో అందరికీ చేరాలని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్ష రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదిగిందని, వందల కొద్దీ స్టార్టప్‌లు వచ్చాయని, ప్రైవేట్ ఉపగ్రహాలు, రాకెట్లు ప్రయోగిస్తున్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మరో 10 కోట్ల మంది మహిళలు.. కొత్తగా స్వయం సహాయక సంఘాల్లో చేరారన్నారు. మౌలిక సదుపాయాల్లో పెను మార్పులు తీసుకొచ్చా మని, దేశ హితమే ప్రథమ ప్రాధాన్యమని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని, మన కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. నూతన నేర చట్టాల్లో శిక్షల కంటే న్యాయానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ ప్రమేయం అతితక్కువగా ఉండేలా పౌర సేవలు ఉంటాయని, ఎగుమతుల్లో పురోగతితో ప్రపంచ ప్రగతిలో భారత్ పాత్ర పెరిగిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జీవన సౌలభ్యమే లక్ష్యంగా ప్రభుత్వ సేవలు అందాలని, ఒకప్పుడు సెల్‌ఫోన్లు దిగమతి చేసుకునే వాళ్లమని, ఇప్పుడు భారత్‌లోనే తయారు చేసుకుంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. వైద్య విద్య కోసం లక్షలు ఖర్చుచేసి విదేశాలకు వెళ్తున్నారని, విద్య కోసం విదేశాలకు వెళ్లే దుస్థితిని తప్పిస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో 75వేల మెడికల్ సీట్లు రాబోతున్నాయని తెలిపారు. చంద్రయాన్ ప్రయోగం యువతలో శాస్త్రీయ ఆసక్తిని పెంచిందని, ప్రపంచానికి సేంద్రీయ ఆహారం అందించే స్థాయికి మన రైతులు చేరాలని ప్రధాని ఆకాంక్షించారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మోదీ స్పష్టం చేశారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే.. భయపడే పరిస్థితి తీసుకొస్తామన్నారు. ఇండియా 5ఉతోనే ఆగదని.. 6ఉపైనా అధ్యయనం కొనసాగుతోందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా భారత్‌ను తయారుచేస్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ఆస్పత్రిలో విధ్వంసం బీజేపీ,వామపక్ష పార్టీల పనే

**- సీఎం మమత ఆరోపణ**

పూర్తిగా ధ్వంసమైందని పోలీసులు వెల్లడించారు. సాక్ష్యాలను కనుమరుగు చేసేందుకే ఈ దాడికి యత్నించినట్లు అధికార, విపక్ష పార్టీలు ఒకదానిపై మరొకటి విమర్శలు గుప్పించుకుంటున్నాయి. వైద్యురాలి మృతికి నిరసనగా పిలుపునిచ్చిన ఆందోళనకు మద్దతుగా వైద్యసిబ్బందితో పాటు పలువురు బుధవారం అర్ధరాత్రి ఆసుపత్రి ముందు గుమిగూడారు. అయితే వారితో పాటు కొందరు గుర్తుతెలియని గుంపు ఉందని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే ఆందోళన హింసాత్మకంగా మారడంతో పోలీసులు లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చింది. టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఆసుపత్రి క్యాంపస్‌పై రాళ్లు రువ్వడంతో కొంతమంది పోలీసులు గాయపడ్డారు. ఆ గుంపును నిలువరించేందుకు యత్నించినప్పటికీ వీలుకాలేదని ఓ అధికారి తెలిపారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కోల్‌కతా పోలీస్ చీఫ్ వినీత్ గోయల్ ఆసుపత్రి వద్దకు వచ్చారు. మీడియాలో జరుగుతోన్న అసత్య ప్రచారం కారణంగానే ఈ దాడి జరిగిందని మండిపడ్డారు. "మా బృందంలో ఎవరూ కూడా నిందితులను కాపాడాలని ప్రయత్నించడం లేదు. మేం బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తున్నామని స్పష్టం చేస్తున్నా. ఈవిధంగా సాక్ష్యాలను నాశనం చేయం" అని దర్యాప్తుపై వస్తోన్న విమర్శలను తోసిపుచ్చారు. ఘటన జరిగిన ఆసుపత్రి గది ఆందోళనకారుల దాడిలో ధ్వంసమైందన్న వార్తలపై కోల్‌కతా పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. "నేరం జరిగిన సెమినార్ గది వద్దకు ఎవరూ వెళ్లలేదు. ఎలాంటి ధ్రువీకరణ లేని వార్తలను వ్యాప్తి చేయొద్దు. వదంతులు వ్యాప్తి చేసినందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించింది. ఇదిలాఉంటే.. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేని నిరసనకు అవాంతరం కలిగించేందుకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. తృణమూల్ గుండాలను పంపారని భాజపా నేత సువేందు అధికారి తీవ్ర ఆరోపణలు చేశారు. తాను తెలివిగల వ్యక్తి అని, తన చర్యలను ప్రజలు గుర్తించలేరని భ్రమ పడుతున్నారని విమర్శించారు. సీబీఐకు సాక్ష్యాలు చిక్కకుండా ఉండేందుకే ఈ చర్యకు ఒడిగట్టారని ఆరోపించారు. మరోవైపు టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఈ దాడిని ఖండించారు. ఈ హింసకు కారకులైన వ్యక్తులు ఏ పార్టీకి చెందినవారైనా సరే.. చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఈ కేసును సీబీఐ దర్యాప్తు చేస్తోంది. కోల్‌కతా పోలీసులు ఈ కేసును పరిష్కరించడంలో ఎలాంటి పురోగతి సాధించలేదని వ్యాఖ్యానించిన కోల్‌కతా హైకోర్టు.. దీనిని కేంద్ర దర్యాప్తు సంస్థకు బదిలీ చేసింది. సాక్ష్యాలు తారుమారు కాకుండా కోర్టు పర్యవేక్షణలో ఈ విచారణ జరగాలని మృతురాలి తల్లిదండ్రులు తమ పిటిషన్‌లో అభ్యర్థించారు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

# తెలంగాణ మలి ఉద్యమంలో తొలి ఆత్మత్యాగి శ్రీకాంతచారి

## ఆగస్టు 15...శ్రీకాంతచారి జయంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

3 .

రుణమాఫీ హామీపై రేవంత్ మాట తప్పారు

– రాజీనామా ఎవరు చేయాలో త్వరలోనే తెలుస్తుంది: హరీశ్



హైదరాబాద్(జనంసాక్షి):ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. స్థాయికి తగ్గట్టుగా రేవంత్ రెడ్డి ప్రవర్తించలేదన్న ఆయన, ఆ విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఆ స్థాయిలో దిగజారిన సీఎం ఇంకెవరూ లేరంటూ విమర్శించారు. అబద్దం సైతం సిగ్గుపడి మూసీలో దూకి ఆత్మహత్య చేసుకునేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రవర్తన ఉందన్న హరీశ్, దేవుళ్ల మీద ఒట్లు పెట్టుకొని మాటపై నిలబడకపోగా, నిస్సిగ్గుగా బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సోనియా పుట్టిన రోజు కానుకగా డిసెంబర్ 9 నాటికి రూ.40 వేల కోట్లతో ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారన్న హరీశ్, ఆ హామీ నెరవేర్చలేక పార్లమెంట్ ఎన్నికల ముందు మరో నాటకానికి తెరతీశారని ఆరోపించారు. ఆగస్టు 15 వరకు రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తానని ఎన్నికల్లో ఊదరగొట్టి అప్పటికే రూ.9 వేల కోట్లు కోతపెట్టారని విమర్శించారు. మాట తప్పడమే తన నైజం అనే రీతిలో తన నిజ స్వరూపాన్ని రేవంత్ బట్టబయలు చేసుకున్నారని ఆరోపించారు. దగా చేశారన్నది స్పష్టంగా తేలిపోయిన తర్వాత, రాజీనామా ఎవరు చేయాలో తెలుస్తుందని హెచ్చరించారు.దేవుళ్లపై ఒట్టుపెట్టి, మాట తప్పి, చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేసిన తప్పు, దైవ ద్రోహానికి రాష్ట్రాన్ని ఆగ్రహించవద్దని ముక్కోటి దేవుళ్లకు మొక్కుతున్నానని తెలిపారు. రేవంత్ ఏ దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పారో, ఆ దేవుళ్లందరి దగ్గరికి త్వరలో తానే స్వయంగా వెళ్తానని హరీశ్‌రావు వివరించారు. రేవంత్ రెడ్డి రైతు ద్రోహానికి మాత్రమే కాదు.. దైవ ద్రోహానికి పాల్పడ్డావని హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి దేవుళ్ల మీద ఒట్టు పెట్టి మాట తప్పిన నువ్వు.. చేసిన అపచారానికి వెంటనే ప్రాయశ్చిత్తం చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డికి సంస్కారం లేదని.. ఆయనలో ఉన్నది వికారమే తప్ప సంస్కారమే కాదని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాట తెప్పినందుకు ఆ దేవుళ్లు తెలంగాణ మీద ఎక్కడ ఆగ్రహిస్తారో.. రేవంత్ చేసిన పాప ఫలితం ప్రజలకు ఎక్కడ శాపంగా మారుతుందో అని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చేసిన తప్పునకు, దైవ ద్రోహానికి తెలంగాణ మీద ఆగ్రహించవద్దని ముక్కోటి

# ప్రజా చైతన్యంతోనే పారిశుద్ధ్యం సాధ్యం

**పారిశుద్ధ్య పనుల్లో వారిని భాగస్వామ్యం చేయాలి - గ్రామాల స్వరూపం మారాలంటే ప్రజల్లో మార్పు రావాలి**

హైదరాబాద్,ఆగస్ట్15 (ప్రజామంటలు):
పంచాయితీల్లో పచ్చదనం పారిశుద్ధ్యం కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టాలన్న లక్ష్యం కానరాడంలేదు. గతంలో బిఆర్ఎస్ పాలకులు ప్రచారం చేసినా పెద్దగా జాగలేకుండా పోయింది. ప్రజల భాగస్వామ్యం లేకపోవడం కారణంగా గ్రామాల్లో పారిశుద్యం లోపించి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. దోమలు స్వైర విహారం చేస్తున్నారు. ప్రజలు మంచం పట్టారు. పారిశుధ్యం, పచ్చదనం, తాగునీరు అందరి హక్కుగా ఉండాలి. నిధులు ఖర్చు చేసినా పరిస్థితిలొఓ మాత్రం మార్పు కానరావడం లేదు. ప్రతీ పల్లె పచ్చగా ఉండేందుకు ప్రణాళిక సిద్దం చేసి అమలు చేయాలి.. పల్లె పట్టణ ప్రగతి కార్యక్రమాలతో మార్పు కనిపించాలి. ప్రతీ పల్లె పచ్చగా పారిశుధ్య లోపం లేకుండా ఉండాలని అందరికీ కనీస మౌలిక సదుపాయాలు అందాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇందుకు అధికారుల సంకల్పం కూడా తోడవ్వాలి. గ్రామాల్లో శ్రమదానాలు చేపట్టాలి. పల్లెల్లో శ్రమదానాలకు యువత ముందుకు వచ్చేలా చేయాలి. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంచుకునేలా చైతన్యం చేయాలి. గ్రామాల్లో అధికారులు కూడా తరచూ తనిఖీల్లో పాల్గొనాలి. పారిశుధ్యం మెరుగుపడేలా అధికారులు ప్రత్యేక కృషి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేయాలి. నిత్యం పారిశుధ్యం పనులు చేసే కార్మికులు ఏనాటి నుండో చాలీచాలని జీతాలతో గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న వారి జీవితాల్లో మార్పులు తీసుకు రావడంతో పాటు వారి వేతనాలు పెంచే కార్యక్రమం చేపట్టాలి. గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యమివ్వాలనే ఉద్దేశంతో పారిశుధ్య కార్మికులను ప్రతీ గ్రామపంచాయతీలో నియమించాలి. జిల్లాలో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు కూడా పారిశుధ్యకార్మికులను నియమించుకునే అవకాశలుండాలి. ఒక్కో జిల్లాలో ఇప్పటికే మేజర్ గ్రామపంచాయతీల్లో 900మందికి పైగా పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరు కేవలం మేజర్ గ్రామ పంచాయతీలకే పరిమితం అయ్యారు. అయినా వేలాదిమంది తెచ్చి పడేస్తున్న చెత్తా చెదారం పదిమందితో తొలగించడం సాధ్యం కాదు. అందువల్ల అందరూ విధిగా నిబంధనల మేరకు చెత్తను పారేసేలా చేయాలి. అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులు ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలి. ప్రతీ పల్లె చక్కటి వాతావరణంలో ఉండాలని, తాగునీరు, పచ్చదనం, పారిశుధ్యం అందరి హక్కుగా ఉండాలని కోరుకుంటున్న వేళ ..ప్రజలు కూడా అందుకు సన్నద్ధంగా ఉండాలి.



# అంటువ్యాధుల నివారణకు చర్యలు

**ప్రజల్లో చైతన్యం వచ్చేలా కార్యక్రమం**

విజయవాడ,ఆగస్ట్15 (ప్రజామంటలు):
గ్రామల్లో అంటువ్యాధుల నివారణకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటు న్నారు. ఇటీవలి వర్షాలకు పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సహాయక చర్యలు తీసుకున్నారు. పచ్చదనానికి తోడు పరిశుభ్రతతో ప్రజలకు వైద్యం చేరువ చేసే కార్యక్రమం ఊపందుకుంది. చంద్రబాబు అధికారం చేపట్టాక వరుస సమీక్షలతో కార్యక్రమాలను పట్టాలకు ఎక్కించే ప్రయత్నంలో ఉన్నారు. ఆస్పత్రుల్లో పెద్ద ఎత్తున వసతుల కల్పనతో పరిస్థితి మారుతోంది. వ్యాధి నిరోధక టీకాలైన మిజిల్స్, రుబెల్లా తదితర వ్యాక్సిన్‌ల ద్వారా వ్యాధినివారణకు ప్రభుత్వం నడుం బిగించింది. నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సుగల పిల్లలకు మిజిల్స్, రుబెల్లా, తట్టు టీకాలను వేయించవచ్చని వైద్యాధికారులు తెలిపారు. గతంలో వేయించిన పిల్లలకు వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో అదనపు డోసును వేయించవచ్చని వైద్యాధికారులు స్పష్టం చేశారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీలతో పాటు జిల్లా వైద్యాధికారులు వ్యాక్సినేషన్ పై ప్రచారం జరుపుతున్నారు. జిల్లాల్లోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, బస్తీల్లో పోస్టర్లు, కరపత్రాలతో పాటు అవగాహన సదస్సుల ద్వారా టీకాలపై ప్రచారం, అవగాహన కల్పించారు. వ్యాధులు వచ్చిన తరువాత దవాఖానలకు పరుగెత్తడం కంటే రోగాలు రాకుండా ముందుజాగ్రత్త పడడమే ఉత్తమమని, అందుకోసం వ్యాధినిరోధక శక్తిని పెంచే టీకాలు వేయించాలని వైద్యులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయడం వల్ల వ్యాధులు రాకుండా ఉంటుందని పలు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు చెబుతున్నారు. వ్యాధులు రాకుండా ముందస్తు వ్యాక్సినేషన్ చేయించుకోవడం, ఒక వేళ రోగాలు వ్యాపిస్తే వాటిని ప్రారంభదశలోనే గుర్తించి, సరైన చికిత్స చేయడం తదితర వాటిపై వైద్యాధి కారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ టీకాల వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, వాటిపై ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోనవసరంలేదని వైద్యాధికారులు స్పష్టం చేశారు. గతంలో వేయించుకున్నవారు మళ్లీ వేయించుకోవచ్చని సూచిస్తున్నారు.

# మన స్వాతంత్ర చరిత్ర మన చిహ్నాలు

## భారత జాతీయ పతాకంలో అశోక చక్రం ప్రత్యేకతలు

(అశోక చక్రం డిజైన్ వెనుక గల చారిత్రిక కారణాలు)



జాతీయ జెండాలో ఉన్న అశోక చక్రం ధర్మచక్రం ఇందులో 24 ఆకులు (స్టోక్స్) ఉంటాయి. క్రీస్తుపూర్వం ( 273బి232) అశోక్ చక్రవర్తి పాలన కాలంలో తన రాజధాని సారనాద్ లోని అశోక స్తంభం పై ఈ చక్రాన్ని వేయించాడు. మన జాతీయ పతాకంలో 1947 జూలై 22న ఈ చక్రాన్ని పొందపరిచారు. ఈ చక్రం తెల్లని బ్యాగ్రౌండ్ లో నీలి ఉదా రంగులో ఉంటుంది. ప్రఖ్యాత సౌండ్ స్టోన్( ఇసుకరాయి )లో చెక్కబడిన నాలుగు సింహాల చిహ్నం సారనాథ్ సంగ్రాహాలయంలో కలదు. ఇది అశోక స్తంభం పైభాగాన ఉంటుంది. దీని నిర్మాణం క్రీస్తుపూర్వం 250లో జరిగింది. భారత ప్రభుత్వం దీన్ని అధికారి చిహ్నంగా గుర్తించింది . 1947 జూలై 22న జాతీయ పతాకంలో ఈ చిహ్ననాన్ని పొందపరిచారు.

లిచక్రం బిచరిత్రలి అశోక చక్రం అశోకుడి కాలములో నిర్మించబడినది. "చక్రా" అనేది సంస్కృత పదం దీనికి ఇంకో అర్థము స్వయంగా తిరుగుతూ "కాలచక్రంలా" తన చలనాన్ని పూర్తి చేసి మళ్లీ తన గమనాన్ని ప్రారంభించేది. "గుర్రం" ఖచ్చితత్వానికి మరియు "ఎద్దు" కృషికి చిహ్నాలుగా గుర్తించబడ్డాయి.

చక్రంలోని 24ఆకులు (స్ట్రోక్స్) 24 భావాలను ప్రతిబింబిస్తాయి.

ఈచక్రంలోగా 24ఆకులు(స్ట్రోక్స్) 24 భావాలను సూచిస్తాయి. 1)ప్రేమ '2) ధైర్యము 3)'సాహసం4) శాంతి' 5)కరుణ '6)మంచి '7)విశ్వాసం' 8)మృదు స్వభావం 9)సంయమనం 10)త్యాగనిరతి' 11)ఆత్మార్పణ12) నిజాయితీ ' 13)సచ్ఛీలత ' 14)న్యాయం' 15)దయ '16)హుందాతనం 17)వినమ్రత "18) దయ19)జాలి '20))దివ్యజ్ఞానం 21))ఈశ్వర జ్ఞానం' 22)దైవనీతి (దివ్య నీతి)' 23)దైవభీతి (దైవభక్తి) 24)దైవంపై ఆశ /నమ్మకము/ విశ్వాసం

(ఆగస్టు 15 న భారతదేశ 77'వ'స్వాతంత్ర్య సమర దినోత్సవ సందర్భంగా)



నేదునూరి కనకయ్య
ఫ్రీలాన్స్ రైటర్ 'కాలమిస్ట్'
సామాజిక ఆర్థిక విశ్లేషకులు, 9440245771

# పాలకుల్లో చిత్తశుద్ధి లోపం..ప్రజలకు శాపం !

దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ప్రజాస్వామ్యం వర్థిల్లుతోంది... దినదిన ప్రవర్ధమానమవుతోంది... అని ప్రకటించుకోవడం కాదు..ప్రజలు ఏ మేరకు దానిని పొందగలుగుతున్నారన్నదే ముఖ్యం. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపు కుంటున్నా..గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా పరిస్థితి తాయరవుతోంది. ఇన్నేళ్లయినా సామాన్యుల బతుకులు బాగుపడడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తున్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలోచనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నామన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురుతున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్యలను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం ఉంటుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహద పడుతున్నాయని చెప్పుకుంటున్నా.. ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగపడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే నేతల్లో చిత్తశుద్ది కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉపన్యాసాలు కాకుండా చిత్తశుద్దితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాస్తున్నారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహార ధాన్యాల ధరలు,

ప్రజలను పట్టిపీడిస్తున్నా..పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్థ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగుతున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యలపై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ది లోపించింది. పేదరికం, నిరక్షరాస్యత తాండవిస్తున్నది. దేశ భద్రత, ప్రగతి, సౌభాగ్యం కోసం ప్రజలు సర్వశక్తులూ ధారపోస్తున్నారు. అయితే ప్రాంతీయ అసమానతలను తగ్గించడంతోపాటు సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకులు తీసుకుంటున్న చర్యలు అంతగా ప్రతిఫలించడం లేదు. పెరిగిన ధరలు సామాన్యులను, మధ్యతరగతి ప్రజలను సొంతింటి కలకు దూరం చేస్తోంది.మనం స్వేచ్ఛగా జీవించేందుకు ఎంతోమంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేశారు. వారిని స్మరించుకోవాల్సిన సందర్భం ఇది. వారి త్యాగాలను కేవలం కొందరే అనుభవిం చడం అభివృద్ది కాదు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నా..వారికి రక్షణ లేకుండా పోయింది. నిర్భయంగా వారు బజారులో తిరిగే పరిస్థితి లేదు. ఈ సమస్యలను ఆకళింపు చేసుకుని విధానాలు రూపొందించి చిత్తశుద్దితో అమలు చేస్తూ పోతేనే మనం సమగ్రాభివృద్ది సాధించగలం. మన భారత ప్రజాస్వామ్యం పరిఢవిల్లగలదు. అందుకు నేతలు గుండెలమీద చేయివేసుకుని ఆలోచన చేయాలి.

# భగత్‌సింగ్ పుస్తకం ఆదర్శం కావాలి

## సమరయోధుల కృషి ఫలితమే మన స్వాతంత్ర్యం

**న్యూఢిల్లీ,ఆగస్ట్15 (ప్రజామంటలు):**
ఒక వివేకానందుడి దేశభక్తి... ఒక భగత్‌సింగ్ ఆత్మశక్తి, ఒక గాంధీజీ ఆశయస్ఫూర్తి.తో మనమంతా ముందుకు సాగాలి. అలా సాగితేనే డే మనం నిజమైన భారతీయులం. భగత్ సింగ్ రాసిన పుస్తకం 'నా నెత్తురు వృథా కాదు...' వాస్తవానికి ఒక సునామీ. భగత్‌సింగ్ మనోభావాలు అవగతమైతే, మనకు నరనరాల్లో విద్యుత్తు ప్రసరిస్తుంది. నెత్తురు ఉడుకుతుంది. దేహం పులకిస్తుంది. 'నన్ను మీరు చూడాల్సింది– నేరస్థుడిగా కాదు, యుద్ధఖైదీగా... నేను చేసింది నేరంకాదు, యుద్ధం... నేను గురికావాల్సింది ఉరితాడుకు కాదు– ఫిరంగికి!' అంటూ, 'రండిరా... ఇదే కాల్చుకొండిరా' అని గర్జించిన మన టంగుటూరి ప్రకాశం మాదిరే భగత్‌సింగ్ నిప్పులు చెరిగాడు. బలిదానానికి సిద్ధపడ్డాడు.లండన్ పోయి బారిస్టర్ చదువుతానన్న పెద్దకొడుకుతో మహాత్మా గాంధీ ఏమన్నారో తెలుసా? 'సత్యాగ్రహంలో పాల్గొని జైలుకు వెళ్ళడమే అంతకన్నా విలువైన విద్యాభ్యాసం. కారాగారం దేశభక్తిని అలవరుస్తుంది. క్రమశిక్షణను నేర్పిస్తుంది. చదువుల పరమలక్ష్యం అదే. ఈ దేశంకోసం పోరాడటమే నీ తక్షణ కర్తవ్యం' అన్నారు. నేటి భారతీయులలో అత్యధిక శాతానికి నాటి స్వాతంత్య పోరాటంలో భాగస్వాములయ్యే అదష్టం లేదనే చెప్పాలి. ఇప్పటి మనలో చాలామందికి అప్పటి రోజుల్లో దేశం కోసం ప్రాణత్యాగం చేసే అవకాశం లేదు. కానీ, మన జాతి ప్రగతికి, మన స్వాతంత్య సమరయోధులు కలలుగన్న భారతదేశ నిర్మాణానికి వీలైనంత మేర శ్రమించడం కోసం మనం జీవించాల్సిన సమయమిది. బాపూజీ కలలు సాకారం చేసే గొప్ప అవకాశం ఇవాళ మన చేతుల్లో ఉంది. పరుల బాధను తన బాధగా భావించగలవారే నిజమైన మహనీయులు అన్నది బాపూజీకెంతో ఇష్టమైన శ్లోకం. ఏ భారతదేశం కోసం బాపూజీ తన జీవితాన్ని తృణప్రాయంగా అర్పించారో, ఎలాంటి సౌభాగ్య భారతం గురించి కలలుగన్నారో దాన్ని సాకారం చేయడం కోసం నేడు కొన్ని కోట్లమంది భారతీయులంతా చిత్తశుద్ధితో కలసికట్టుగా కృషిచేస్తున్నారు. వారి స్ఫూర్తితో ముందుకు సాగడమే మనకర్తవ్యం కావాలి.

## వ అడ్రస్ లేని' విదేశాంగ శాఖ ఆఫీసులు – అయోమయంలో వలసదారులు

# గల్ఫ్ బాధితులను గేటు వద్దనే అడ్డుకుంటున్న భద్రతా సిబ్బంది

### రామ కిష్టయ్య సంగన భట్ల

**ధర్మపురి ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే ప్రొటెక్టర్ అఫ్ ఎమిగ్రంట్స్ – పిఓఇ (వలసదారుల పరిరక్షకులు), క్షేత్రీయ ప్రవాసి సహాయత కేంద్రం – కేపీఎస్కే అనే రెండు వ్యవస్థల కార్యాలయాలను కలిపి సికిందరాబాద్ పాస్ పోర్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ లోని రెండో అంతస్తులో నిర్వహిస్తున్నారు. విదేశాంగ శాఖ కార్యాలయాల చిరునామాను, వివరాలను సూచించే నేమ్ బోర్డులు లేకపోవడం వలన గల్ఫ్ వలసదారులు, వారి కుటుంబ సభ్యులు అయోమయానికి గురవుతున్నారు. బయట ఉంచాల్సిన బోర్డును లోపల ఉంచారు. గల్ఫ్ తదితర దేశాలకు వెళ్లాలనుకునే వారితో పాటు ఇప్పటికే గల్ఫ్ తదితర దేశాలలో ఉన్న వలస కార్మికుల కుటుంబ సభ్యులు సలహాలు, సూచనలు పొందడం కోసం, సమస్యలను విన్నవించడం కోసం పిఓఇ ఆఫీస్ ను, ప్రవాసీ సహాయతా కేంద్రాన్ని స్వయంగా సందర్శించడానికి అడ్డంకులు ఎదురవుతున్నాయి. సికింద్రాబాద్ పాస్ పోర్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ వెనుక గేటు వద్ద భద్రతాపరమైన ఆంక్షలు ఉండడంతో ఈ కార్యాలయాలకు వెళ్లడం కష్టంగా ఉంది. సులభంగా ఆఫీసుల లోకి ప్రవేశం (వాక్–ఇన్) ఉండేలా, ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని గల్ఫ్ వలస వ్యవహారాల విశ్లేషకులు, టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి విదేశాంగ శాఖ ఉన్నతాధికారులకు ఈమెయిల్ ద్వారా, 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా విజ్ఞప్తి చేశారు.




# ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గారి జన్మదిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.బ్రాహ్మణులు. ముస్లిం పెద్దలు. క్రిస్టియన్స్ ఫాదర్స్. వొడితల ప్రణవ్ బాబు గారిని ఆశీర్వదించడం జరిగింది వొడితల ప్రణవ్ బాబు గారికి గజమాలవేసి శాలువాలతో సత్కరించి కేక్ కటింగ్ చేయించడం జరిగింది జమ్మికుంట మండలం పట్టణం లో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ అభిమానులు చాలామంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. అలాగే జమ్మికుంట అయ్యప్ప స్వామి టెంపుల్ లో పూజలు నిర్వహించి అయ్యప్ప మాల వేసుకున్న స్వాములకు భిక్ష



కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే జమ్మికుంట శివాలయంలో జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశిని స్వప్నకోటి వైస్ చైర్ పర్సన్ జమ్మికుంట సుంకరి రమేష్ పట్టణ అధ్యక్షులు . పొనగంటి మల్లన్న మాజీ సర్పంచ్ కౌన్సిలర్. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సాయిని రవి. గౌరవ కౌన్సిలర్లు వీరన్న. బిక్షపతి. స్వరూప శ్రీహరి .దేశిని రాధా సదానందం .శ్రీపతి నరేష్. పొన్నగంటి సారంగం. పొనగంటి రామ్మూర్తి. కుదాడి రాజన్న. దిడ్డి రాము. రవి కంటి రాజు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడవు సారంగపాణి. ములుగురి సదయ్య. పుల్లూరి సదానందం. మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రేణుక శివ యూత్ కాంగ్రెస్ నాయకులు సజ్జు. సత్తిరెడ్డి శ్రీనివాస్ పరుశురాం పాతకాల అనిల్ దొడ్డ శ్రీకాంత్ నవీన్ అజయ్ సలీం ముద్దమల్ల రవి అయోధ్య శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు

# జిల్లా పోలీస్ కార్యాలయంలో 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

# దేశ సేవకు పునరంకితం కావాలి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** జిల్లా పోలీస్ కార్యాలయం లో గురువారం 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 78 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు.



మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని తెలంగాణ కల్చర్ అనే అంశంపై పెయింటింగ్ కాంపిటీషన్ పిల్లలకు నిర్వహించడం జరిగింది. ఈ కాంపిటీషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 1వ ప్రైజ్: సి హెచ్. స్ఫూర్తిక, 2వ ప్రైజ్: సి హెచ్. శృతిక, 3వ ప్రైజ్: ఏ. నివాన్షి లకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు ,రంగా రెడ్డి,రవీంద్ర కుమార్, ఏ .ఓ శశికళ, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ ,రిజర్వు ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కిరణ్ కుమార్ , వేణు, మరియు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ లు, డిపివో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మన ప్రెస్ క్లబ్ జెండా పండగ కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగరావు రావు



**కోరుట్ల ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** ఎందరో మహానుభావులు ఆంగ్లేయులతో ప్రాణాలకు సైతం తెగించి యుద్ధాలు చేసి లక్షల మంది భారతీయులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న మన దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు లు పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని మన ప్రెస్ క్లబ్ కోరుట్ల పట్టణంలో నిర్వహించిన జెండా పండుగ కార్యక్రమంలో వారు పాల్గొని దేశ స్వాతంత్ర్య సమయంలో జరిగిన పరిణామాలను వివరించారు. అనంతరం మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జండా ఆవిష్కరించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అల్లే రాము, మన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కటుకం గణేష్, కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు కొండ్లెపు అర్జున్, గిన్నెల శ్రీకాంత్, వన తడుపుల నాగరాజు, గుడిసె కోటేష్, కత్తిరాజ్ శంకర్, తీగల శోభన్ రావు, కోడూరి ప్రేమ్ కుమార్, మంచి కట్ల విజయ్, దయా మదన్, చింతోజి రాధాకృష్ణ, తుమ్మల శేఖర్, కట్టే కోల సురేష్, బద్రి సృజన్, వెంకట్ రెడ్డి భార్గవ్, తదితరులు ఉన్నారు.

## ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల పోలీస్ స్టేషన్లో సీఐ ఆఫీసులో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సిఐ పులి రమేష్ జెండా ఆవిష్కరించారు ఎస్సై గోదారి రాజకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు అనంతరం స్కూలు పిల్లలకు బుక్స్ పెన్నులు స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మల్లేష్ బక్కయ్య విటల్ రావు రాజు కుమారస్వామి రవి షఫీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



గొల్లపెల్లి మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠ కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిఏలేటి లింగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపుర ప్రముఖులు, యువకులు, పెద్దలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో విశేషమైన

### సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోలీస్ పతకాలను అందజేసిన ఎస్పీ



**జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించి నందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలకు జిల్లా నుండి ఎంపిక అయిన 26 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది కి జిల్లా ఎస్పీ పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు,రంగా రెడ్డి,ఎస్బిఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ రిజర్వు ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ , వేణు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రాజు యాదవ్



**ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మరియు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్తమ పోలీసు అవార్డు అందుకున్న ముద్దుబిడ్డ (కానిస్టేబుల్ ) దాడి రాజు యాదవ్. హృదయపూర్వక అభినందనలు ఎల్కతుర్తి పోలీసులు అందరూ అభినందనలు తెలిపారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ఇల్లందకుంట ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఇండిపెండెన్స్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సంఘీయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్వాల తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి మురహరి రాజు యువసేన మండల అధ్యక్షుడు మురహరి అనిల్ విజయ గిరి మహేష్ గౌరవ అధ్యక్షులు జంపాల రితేష్ ఉపాధ్యక్షులు మురారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో, కోరుట్ల లో జాతీయ జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు

# పుస్తె మట్టెలు అందించిన ఎస్.ఆర్.కె గ్రూప్ చైర్మన్



**ఇల్లందకుంట ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** ఇల్లందకుంట మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో ఎస్.ఆర్.కె. గ్రూప్ చైర్మన్ బండారి మారుతి - శారద మరియు ఏర్రం శెట్టి కృష్ణారావు - గాయత్రి శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన (కీ.శే. ఇంగోల ఉపేందర్)- పద్మ ల కుమార్తె అర్చన వివాహానికి కానుకగా పుస్తె మట్టెలు అందజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ



**గొల్లపల్లి ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** గొల్లపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు స్వీట్లు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ఎవరైతే 9/10 మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారో వారికి లయన్స్ క్లబ్ నుండి ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు అందజేస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు వారి పాఠశాలలో గేటు లేక ఇబ్బంది పడుతున్నామని చెప్పడంతో వారికి 15 రోజులలో ఐరన్ గేట్ అమరుస్తామని హామీ ఇచ్చారు.

# నారాయణదాసు కార్తిక్ ఆధ్వర్యంలో చల్లూరు నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ఏర్పాటు



**వీణవంక ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** చల్లూరు గ్రామంలో నూతన నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాయి బ్రాహ్మణ సంఘం వీణవంక మండల అధ్యక్షులు నారాయణ దాస్ కార్తీక్ గారు హాజరు అయ్యారు.వారి ఆధ్వర్యంలో చల్లూరు గ్రామశాఖ అధ్యక్షునిగా ముత్యాల సతీష్ ప్రధాన కార్యదర్శిగా నారాయణదాసు అనిల్ ఉపాధ్యక్షులుగా నారాయణదాసు శ్రీనివాస్ గౌరవ అధ్యక్షునలుగా నారాయణదాసు శంకర్. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సభ్యులు కుల బంధువులు పాల్గొన్నారు.



**89వ సారి రక్తదానం చేసిన జనగామ పట్టణానికి చెందిన సామాజిక సేవ చేస్తున్న ప్రముఖులు మల్లిగారి రాజు. బెస్ట్ బ్లడ్ డోనర్ గా అవార్డు అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.**

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరించిన ఎమ్మార్వో జగత్ సింగ్



**ఎల్కతుర్తి ఆగస్టు 15 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఎమ్మార్వో జగత్ సింగ్ జండా ఆవిష్కరించారు. తదనంతరం స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన ఎందరో మహానుభావులను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో బద్రునాయక్, సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ, ఆర్ ఐ సదానందం, సర్వేర్ సుజాత, శంకర్, రాజు, విష్ణుమూర్తి, శ్రావణ్, విశ్వాస జ్యోతి తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గానికీ అన్ని విధాలుగా అండగా ఉంటా

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** పట్టణములోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభా కాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అంతకుముందు ఆలయంలో మార్కండేయ స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగిత్యాల శాసన సభ్యులు. జగిత్యాల పద్మశాలి సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటా. గతంలో సైతం పద్మశాలి సంఘానికి, నవ దుర్గ సేవా సమితి కి సైతం నిదులు మంజూరు చేయటం జరిగింది అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్ లు క్యాధాసు నవీన్, గుర్రం రాము, దాసరి లావణ్య, ఆల్లె గంగాధర్, జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి చేట్పల్లి సుధాకర్, సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్ చిన్న జిఆర్, ఉపాధ్యక్షులు బోగ రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరి గాదాసు రాజేందర్, జాయింట్ సెక్రెటరి మానపురి మహేష్, ట్రేజరర్ కొక్కుల ప్రభాకర్, మరియు డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరీ, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సంబారి కళావతి పాల్గొన్నారు.

# తిరుమలపూర్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు




**కొడిమ్యాల ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలములోని తిరుమలపూర్ ఉన్నత పాఠశాలలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జ్యోస్నా దేవి జెండా ఎగుర వేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, పిరమిడ్స్, నిర్వహించడం జరిగింది. అంతకు ముందు గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోస్నా దేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవ రాజం, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు గంగుల పద్మ, మల్లేష్ యాదవ్, హరేందర్, మాజీ ఉప సర్పంచ్ లు పెంకాసుల లక్ష్మి, మల్లయ్య,నాగెల్లి నర్సయ్య, మాజీ వార్డ్ మెంబర్ కోలకాని పద్మ, సత్యం, ఉపాద్యాయులు ఐలయ్య, నాగరాజు, స్వాతి, ఆదిరెడ్డి, బాల రాజు, శంకర్, సీఆర్ పి సాయిలు, గ్రామస్తులు, తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జువ్వాడి సోదరులు



**కోరుట్ల ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** కోరుట్ల నియోజకవర్గ కేంద్రమైనటువంటి కోరుట్ల పట్టణంలోని అతి పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్ డి ఎఫ్ )8 లక్షల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు గురువారం రోజు పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో చేపట్టాలని ఈ సందర్భంగా కాంట్రాక్టర్కు సూచించారు 1100 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 20, 21, 22 తేదీలలో లక్ష్మీదేవి అమ్మవారు విశ్వక్సేన ఆంజనేయస్వామి ల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలకు భక్తులందరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు లు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మునిసిపల్ చైర్మన్ అన్నం లావణ్య, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలు పాల్గొన్న గ్రామ సంఘాల మహిళా నాయకురాళ్ళు



**ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో మహిళా గ్రామక్య సంఘాల ఆధ్వర్యంలో జరిగినటువంటి 78వ స్వాతంత్ర వేడుకల్లో జనని మహిళ గ్రామైక్య సంఘం వివో ఆధ్వర్యంలో జరిగినటువంటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో బొంకూరీ కళ్యాణి జెండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ.... స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జెండా ఆవిష్కరణలో అవకాశం కల్పించినటువంటి వివోలకు గ్రామ ప్రజలకు మహిళా సంఘం గ్రూప్ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వివోఏ ఎండి అమీనా వాంకే తారాబాయ్ బలే రావ్ లావణ్య కుడితాడి అనిత అంగన్వాడీ టీచర్ సుకినే మాలతి వారి సిబ్బంది చింతలపల్లి గ్రామ కార్యదర్శి గంగిరెడ్డి, సతీష్ పంచాయితీ సిబ్బంది బొంకురి కార్తీక్, హింగే నర్సింగం, సంతాజీ రాజేశ్వరరావు, సుకినే సుధాకర్, హింగే శ్రీకాంత్, మైస కిరణ్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆశ వర్కర్, బొంకూరి సునీత, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గార్డియన్ స్కూల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ




**జమ్మికుంట ఆగస్ట్ 15 (ప్రజామంటలు):** 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లో సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలందరూ స్వతంత్ర పోరాట వీరుల వేషధారణ ధరించి, ఫ్లాగ్ మార్చ్ చేస్తూ స్వతంత్ర పోరాటంలో చేసిన వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ జెండా ఆవిష్కరణ చేసి పిల్లలను ఉద్దేశించి స్వతంత్ర ఉద్యమ నాయకుల త్యాగాలను దేశం కోసం వారు చేసిన కృషిని బ్రిటిష్ వారి చెంత నుండి దేశాన్ని విడిపించడానికి వారు పడ్డ కష్టాన్ని పిల్లలకు తెలియజేసి రానున్న కాలంలో భారత దేశ స్వతంత్ర స్ఫూర్తిని కొనసాగించాలని మనమంతా బావి భారత పౌరులుగా ఎదిగి భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేకలమండి స్కూల్ లో రోటరాక్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పోటీలు విజేతలకు బహుమతుల అందచేత



**సికింద్రాబాద్ ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో రోటరాక్ట్ క్లబ్ హైదరాబాద్ నార్త్ జోన్ నిర్వాహకులు చిన్నారి విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. ఇండిపెండెన్స్ డే ను పురస్కరించుకొని నిర్వహించిన మెమోరీ, ఎంకరేజింగ్ యాక్టివిటీ, ట్రికీ మైండ్ గేమ్స్ లల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రొద్దటూరి సంజన, సెక్రటరీ ప్రొద్దటూరి శ్రావణి, బోర్ట్ మెంబర్స్ ప్రణీత్, భరత్, రోష్ని, వసుధ, తనూజ, స్కూల్ హెడ్మాస్టర్ స్వరూప, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మరిగడిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం



**జనగామ ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** జనగామ మండలం మరిగడి గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయం, యువజన సంఘాలు,అంగడి వాడి కేంద్రాలు,ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు జాతీయ జండా ఆవిష్కరించారు. గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాన్ని రాగయుక్తంగా, మధురంగా ఆలపించి గ్రామస్థుల మన్ననలు పొందారు.స్థానిక ఉన్నత %ఽ% ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుక లకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం రాజారెడ్డి, రేణుకుంట్ల మురళి, స్టీఫెన్, మధుకర్ రెడ్డి, శివరంజని రెడ్డి, సాంబరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చేర్ పర్సన్ రజిత, మహిళా గ్రూప్ విఓలు, విఓఏలు,అధ్యక్షులు, కార్యదర్శులు నాగమణి, నాగజ్యోతి, స్వప్న, సఫియా, మహేశ్వరి, రజిత, బాలమణి,సుమలత అంగనవాడీ టీచర్స్ సుజాత, యాకలక్ష్మి, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాలు, ఎస్ఎంసి మాజీ చైర్మన్ లు గణేష్, రజిత తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో గ్రామ పెద్దలు, యువజన సంఘాలు, ప్రముఖల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల ఇంగ్లీష్ స్కిల్స్ మరియు తెలుగు, గణితంలో ప్రతిభను కనబరచి నందుకు విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.

# మర్యాదపూర్వకంగా సిఐ నీ కలిసిన ఆరే సంక్షేమ సంఘ నాయకులు



ఎల్కతుర్తి ఆగస్ట్ 15 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సీఐ పులి రమేష్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు సిఐని కలసి శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి హింగే భాస్కర్ ఉపాధ్యక్షులు సుకినే సుధాకర్ మండల అధ్యక్షులు కొడుతాడి రాజు సుకినే సంతాజి ఎంగే రాజేశ్వరరావు అశోక్ ఇంగే రవీందర్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు



**హుజురాబాద్ ఆగస్టు 15 (ప్రజామంటలు) :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు గురువారం హుజూరాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు భారీ కేకును ఏర్పాటు చేయగా ప్రణవ్ బాబు కట్ చేశారు. టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బస్టాండ్ వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణవ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రక్తదానం నిర్వహించారు. కాగా రాత్రి ఆయన స్వగ్రామంలోని సింగాపూర్ లో జన్మదిన వేడుకలు కాంగ్రెస్ అభిమానులు మధ్య ప్రణవ్ బాబు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్చాలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు కొల్లూరి కిరణ్ తోట రాజేంద్రప్రసాద్, గూడూరు స్వామి రెడ్డి, తాళ్లపల్లి రమేష్ సాయిల రాజు, సుగుణాకర్ రెడ్డి, కోలిపాక శంకర్, కాజీపేట శ్రీనివాస్, ఎర్ర రవీందర్ శ్రీనివాస్ అప్సర్ మిడిదొడ్డి శ్రీనివాస్, మిడిదొడ్డిరాజు గోపాల్ రావు, టేకుల శ్రావణ్ సందమల్ల నరేష్ చందమల్ల బాబు, బండ నవీన్, చంద్రశేఖర్ ,శ్రీనివాస్, ఢౌసిఫ్, మహిళ నాయకురాలు ఆలేటి సుశీల, యే ముల పుష్పలత, రాజేశ్వరి, కరీమా తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గొల్లపల్లి ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** గొల్లపల్లి మండల కేంద్రంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో మహమ్మద్ జమీర్ జెండా ఆవిష్కరించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సాయిబాబా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రాథమిక వైద్య కేంద్రం ఆదర్శ పాఠశాల ప్రైవేటు స్కూళ్లలో గ్రామపంచాయతీ కార్యాలయం వివిధ కుల సంఘాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు దేశభక్తి పుట్టే విధంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ జాతీయ నాయకులు మరియు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో పాఠశాలకు వచ్చారు ప్రతి భారతీయుని మనసులో దేశభక్తిని రంగరించే విధంగా దేశం మనదే తేజం మనదేశం రంగీలా రంగీలా బంబం బోలే సత్యం పలికే హరిశ్చంద్రుడు వందేమాతరం వంటి పాటలకు నుంచి పాటలకు నృత్యాలను అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తాసిల్దార్ జమీర్ , మండల పరిషత్ ప్రత్యేక అధికారి సాయిబాబా, ఎంపీడీవో రాంరెడ్డి ,ఎంపీ ఓ సురేష్ రెడ్డి, సూపర్డెంట్ రవీందర్ రావు, వైద్యాధికారి సురేష్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎరవేణి రాజకుమార్ ,పశు వైద్యాధికారి రవీందర్, పంచాయతీ కార్యదర్శి మధు, హెడ్ కానిస్టేబుల్ గణేష్, వేణు, సాయి ,గ్రామ పుర ప్రముఖులు విద్యార్థిని విద్యార్థులు యువకులు మాజీ ప్రజా ప్రతినిధు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ అందాలి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ (రామ కిష్టయ్య సంగన భట్ల)

**ధర్మపురి ఆగస్ట్ 15 (ప్రజామంటలు) :** ఎందరో భారతీయుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న దేశ స్వాతంత్ర్య ఫలాలు దేశవాసులందరికీ చెందాల్సిన అవసరం అనివార్యంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే హోదాలో ప్రప్రథమంగా జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వాతంత్ర్యం సాధించిన అమరులను, వాటి అమూల్య త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నియోజక వర్గ సమస్యలన్నీ తనకు కరతలామలకం మాత్రమే అని, సమయానుకూలంగా వాటి పరిష్కారం కోసం అహరహం శ్రమించి, ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే సతీమణి కాంత కుమారి, పిసిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దినేష్, మున్సిపల్ కౌన్సిలర్ లు సంతోషి, నాగలక్ష్మి, పద్మ, నాయకులు వేముల రాజేశ్, ప్రసాద్ సింహరాజు, సముక్, సత్యనారాయణ, శ్రీనివాస్, మొగిలి, రాజేశ్, తిరుపతి, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల శాతవాహన యు.పి.ఎస్. వాణీ నగర్ స్కూల్ లో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భరత మాత వేశధారణలో కొండ్లెపు తన్విక, ఝూన్ లక్ష్మీబాయి గా అల్లాడి ఆద్య. పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్ళు లిఖిత, తరుణి, లహరి మాధవి, ప్రణిత మరియు స్కూల్ డైరెక్టర్ వనమాల రజని గంగాధర్.**




















EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com